



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

శనివారం | 6 డిసెంబర్ 2025




## అన్నమయ్య జిల్లాకేంద్రంగా ప్రకటించాలని ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను వెంటనే ప్రకటించాలని రైల్వే కోడూరు నియోజకవర్గ 27 వేల ముస్లిం ఓటర్ల తరపున వివిధ పార్టీ నాయకులు ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు. దాదాపు 80 వేలకు పైగా ఉండే నియోజకవర్గ ముస్లిం తరపున మైనార్టీ లీడర్లు జామియా మసీదు నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. తమకు రాయచోటివల్ల గత మూడేళ్ల నుండి ఎన్నో పడరాని పాట్లు పడ్డామని దానికంటే కూడా పాత జిల్లా కేంద్రం కొన్ని వందల రెట్లుమేలని జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే ఒక సెంట్రల్ రిజర్వ్ ఫారెస్ట్ దాటుకొని చెయ్యేరు నది దాటుకొని ఎంతో భీకర ప్రయాణం చేయాల్సి వస్తుందని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి అందరికీ అనుకూలంగా ఉండే రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే అన్ని విధాలుగా ప్రజలకు అనుకూలంగా ఉంటుందని ఎమ్మార్వో కి మరియు సిఐకి విన్నపం తెలియజేశారు. ఇందులో రైల్వేకోడూరు జేఏసీ నాయకులు మరియు రైల్వే కోడూరు ముస్లిం మత పెద్దలు వివిధ పార్టీ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వం మౌనం వీడి ఎలక్షన్స్ కి ముందు చేసిన వాగ్దానాలు మాట మీద నిలబడి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ ఉద్యమం చాలా ఉధృతం కాబోతుందని హెచ్చరించారు.









## విద్యార్థులను అన్నివిధాలుగా తీర్చిదిద్దేందుకే మెగా పీటీఎం సమావేశాలు

**-రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**

**రాజంపేట మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు అందర్నీ అన్ని విధాల తీర్చిదిద్దేందుకు వారి బంగారు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ లు మెగా పిటిఎం సమావేశాలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్రాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని కొత్త బోయినపల్లె ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భారతీ అధ్యక్షతన మిగతా 2లో



## మతం మానవత్వాన్ని బోధిస్తుంది

**-ముస్లింలు అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందదాయకం**

**-ఇలాంటి కార్యక్రమాలు విచ్ఛిన్న శక్తులకు చెంపపెట్టు**

**-మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భిన్నత్వంలో ఏకత్వం దేశ ప్రగతికి సోపానమని, ఐకమత్యమే మహాబలం, హిందూ ముస్లిం ఐక్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమనే లక్ష్యంతో ఆనమయ్య జిల్లా, రాయచోటికి చెందిన ముస్లిం మైనార్టీల అధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని మణికంఠ గిరి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద మాల ధారణ మిగతా 2లో








## రాజంపేట కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పాటు చేయాలి

**-డిప్యూటీతాసిల్దార్‌కి ముస్లింల వినతి పత్రం**

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కావాలి రాజంపేట కేంద్రంగా ఉండాలి అన్న నినాదంతో చిట్వేలిలో ముస్లింలు శుక్రవారం, ప్రార్ధన అనంతరం అందరూ మూకుమూడిగా జిల్లా సాధనకై చిట్వేలి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు. అన్నమయ్య జిల్లాగా రాజంపేట కేంద్రంగా ఏర్పాటు చేయాలని స్థానిక డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ ,కు ముస్లింలందరూ కలిసి సంతకాలు సేకరించిన వినత పత్రాన్ని అందజేశారు. సాధిద్దాం సాధిద్దాం రాజంపేట అన్నమయ్య జిల్లా కేంద్రంగా సాధిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు సామాజిక కార్యకర్త చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ కార్యదర్శి గాడి మిగతా 2లో

## ప్రభుత్వ ఏపీ మోడల్ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**-మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా భోంచేసి పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి నియోజక వర్గం సిబ్యాల లోని ప్రభుత్వ ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పి.టి.ఏం కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సహబంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సమయంలో పిల్లలతో మిగతా 2లో





## మతం మానవత్వాన్ని బోధిస్తుంది

**(మొదటి పేజీ తరువాయి)**ధరించిన 700మంది అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవాణా, యువజన క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటీ నిర్వాహకులు, గురు స్వాములు ఘనంగా స్వాగతం పలికారు. అతిథులుగా హాజరైన వారికి స్వామి వారి దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో గురుస్వాములు బసిరెడ్డి, సురేష్, జయశంకర స్వాములను దుశ్శాలువతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. అదేవిధంగా అతిథులుగా హాజరైన వారిని కూడా అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించి, అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ కఠినమైన, దీక్ష నియమములతో అయ్యప్ప స్వామి మాలధారణ ధరించడం చాలా అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు కూడా కుల, మతాలకతీ తంగా సోదరుల వలె కలిసి మెలగాలన్నారు. ఒకరి సాంప్రదాయాలను ఒకరు గౌరవించుకుంటూ సాంప్రదాయ పండుగలను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని, దాతల సహకారంతో అయ్యప్ప స్వామి ఆలయాన్ని ఏర్పాటు చేసి మాల ధారణ ధరించిన స్వాములకు వసతి సౌకర్యాలతో పాటు బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న ఆలయ నిర్వాహకులకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డితో పాటు మైనార్టీ సోదరులు అన్వర్, గోల్డ్ ఖాదర్ బాషా, మహమ్మద్ బేగ్, అబ్దుల్ రహిమాన్, చింది మహబూబ్ బాష, అమానుల్లా, చికెన్ ఎజాస్, స్టోర్ ఎజాస్, సుభాహన్, జలాల్, నిజాం, తంజీర్, నిసార్, పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు తదితరులు హాజరయ్యారు.



## రాజంపేట కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పాటు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**ఇంతియాజ్ అహ్మద్, ఆధ్వర్యంలో ముస్లింలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా సాధనకై పోరాడుదామని ఏకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలు నమ్మి కూటమిని నమ్మి గెలిపించాలని గుర్తు చేశారు. జేఏసీ గా ఏర్పడి పార్టీలకు వర్గాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా సాధనకై ముందుకు వెళతామని ఆయన వెల్లడించారు. జిల్లా సాధించుకోలేక పోతే ఎనకటి తరాల మన పిల్లలు ఇబ్బందులకు గురవుతారని గుర్తు చేశారు. అప్పటి బ్రిటిష్ కాలంలోనే అన్ని సమకూర్చిన చరిత్ర రాజంపేటకు ఉందని గుర్తు చేశారు. రైలు సౌకర్యం రవాణా సౌకర్యం మరి అన్ని వనరులు ఉన్న ప్రాంతం రాజంపేట అని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే ప్రజలందరికీ మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వర్షం ని కూడా లెక్కచేయకుండా చిట్వేలి ప్రజలు సమిష్టిగా ప్రధాన గుంజును నది పై ఉన్న బ్రిడ్జి పైన నిరసన తెలిపామని గుర్తు చేశారు. జిల్లా సాధించుకునే విషయంలో కుల మతాలకు వర్గాలకు వర్ణాలకు అతీతంగా ముందుకు వెళ్లి పోరాడితేనే జిల్లా సాధ్యమని విషయాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ ఏపీ మోడల్ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రవర్తించే తీరు ఎలా ఉంది, తరగతులు బాగా జరుగు తున్నాయా లేదా, పాఠశాలలో క్రీడలు, కళలు, సృజనాత్మక కార్యక్రమాలు ఏవిధంగా నిర్వహించబడుతున్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భోజనం యొక్క నాణ్యతను పరిశీలించి, విద్యార్థులు తీసుకునే ఆహారంపై వారి అభిప్రాయాలను స్వయంగా పిల్లలు మరియు తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలో నిర్వహిస్తున్న పేరెంట్–టీచర్ సమావేశంలో పాల్గొని, విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, అభివృద్ధి, ప్రవర్తన తదితర అంశాలపై తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధన విధానం, బోధన ప్రభావం, పరీక్షా ఫలితాలపై సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న విద్యా పరిరక్షణ చర్యలు విద్యార్థులకి సక్రమంగా చేరేలా చూడటం ఉపాధ్యాయుల బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య పొందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పాఠశాల శుభ్రత, మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, అందుకే విద్యా హక్కు మాత్రమే కాకుండా, సమగ్రాభివృద్ధి హక్కు కూడా వారికి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల మానసిక, శారీరక వికాసం కోసం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి వారం ఏర్పాటు చేసి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకే మెగాపిటీఎం సమావేశాలు

**(మొదటి పేజీ తరువాయి)**నిర్వహించిన మెగా పిటిఎం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉ పాధ్యాయులు ప్రత్యేకంగా సమావేశమై విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ విద్యార్థులను తీర్చిదిద్దినప్పుడే దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా వారి వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెడు వ్యసనాలకు సమాసాలకు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని తెలిపారు అనంతరం ఎంఈఓ లు రమునాథ రాజు సుబ్బరాయుడులు ప్రధానోపాధ్యాయురాలు భారతీ ప్రసంగించారు. చివరగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ముస్లింల మానవహారం

**-అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలి**

**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట అన్నమయ్య జిల్లా కేంద్రంగా అన్ని అర్హతలు కలిగిన రాజంపేటను ప్రకటించాలని రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పాత బస్టాండ్ సర్కిల్లో పెద్దఎత్తున ముస్లింలు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, జేఏసీ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేట ను ప్రకటించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన జేఏసీ సభ్యులకు, ముస్లింలకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జనసేన యల్లటూరు శ్రీనివాసరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఋషి అగస్త్య వాహన యాత్ర బృందాన్ని సత్కరించిన రెవెన్యూ శాఖ అధికారులు

**రాజంపేట మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం 2022 నుండి వారణాసిలో మూడు కాశీ తమిళ సంగమం సంచికలను నిర్వహించింది. దేశంలోని రెండు పురాతన జ్ఞాన కేంద్రాల మధ్య శతాబ్దాల నాటి సజీవ సంబంధాలను తిరిగి కనుగొని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన " ఏక్ భారత్ శ్రేష్ట భారత్ " దర్శనీకతను మరియు జాతీయ విద్యా విధానం 2020లో పొందుపరచబడిన భారతీయ సంస్కృతి మరియు నైతికతలో పాతుకుపోయిన సమగ్ర మరియు భవిష్యత్తును చూసే విద్య యొక్క ఆలోచనను సహకారం చేయడం లో భాగంగా తమిళనాడు మరియు కాశి రెండిటిలోనూ గత మూడు ఎడిషన్లలో కనిపించిన అపారమైన ఉత్సాహం / నేర్చుకున్న విషయాలనుండి ప్రేరణ పొంది. ఈ సంవత్సరం కాశీ తమిళ సంగమం యొక్క నాల్గవ ఎడిషన్ 2025 డిసెంబర్ రెండవ తేదీ నుండి 15వ తేదీ వరకు వారణాసిలో నిర్వహించాలని మంత్రిత్వ శాఖ నిర్వహించింది. తమిళనాడు నుండి వివిధ రంగాలకు చెందిన ఏడు విభాగాలలో సుమారు 1500 మంది ప్రతినిధులు వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి 14 రోజుల వ్యవధిలో వారణాసి మరియు ఇతర ఆసక్తికరమైన ప్రదేశాలను సందర్శిస్తారు. ఇందులో భాగంగా ఒక బృందం శుక్రవారం తమిళనాడు నుండి వారణాసి వెళ్లే మార్గంలోని రాజంపేట బైపాస్ రోడ్డు లోని ఆంజనేయస్వామి గుడి వద్ద చేరుకోగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్థానిక తహసిల్దార్ పీర్ మున్ని, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, రెవిన్యూ సిబ్బంది వీఆర్వోలు, సర్వేయర్లు, సచివాలయం సిబ్బంది,ఎన్జీవో ప్రెసిడెంట్ అండ్ మన్నూరు గ్రామస్తులు శాలువా కప్పి పూల బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, ఎన్జీవో సంఘం నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# చదువుకునే పిల్లల బంగారు భవిష్యత్తే ధ్యేయంగా మెగాపిటిఎం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** చదువుకునే పిల్లల బంగారు భవిష్యతే ధ్యేయంగా మెగాపిటీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశంలా, మధుర స్మృతిలా నిలిచిపోయేలా పేరెంట్స్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం చిన్నమండెం మండలం మల్లూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పండుగ వాతావరణం లో మెగాపిటీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి పూలతో, కోలాటంతో స్వాగతంపలికారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి చిన్నారుల ప్రార్ధనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దూరదృష్టితో రాష్ట్ర విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందించాలన్న లక్ష్యంతో మెగా పిటీఎం కార్యక్రమాన్ని వినూత్నంగా ప్రారంభించామని, దీని ద్వారా తల్లిదండ్రులు, గురువులు, విద్యార్థుల మధ్య బలమైన వంతెన ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి విద్యపై ఉన్న ప్రామాణికతను ప్రతిబింబిస్తూ రాష్ట్రంలోని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో నాణ్యతయుతమైన యూనిఫార్ములు, బూట్లు, పాఠ్యపుస్తకాలు పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే చర్యలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. డొక్క సీతమ్మ పేరు మీద మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత రుచిగా తయారు చేసి పిల్లలకు రాష్ట ప్రభుత్వం అందిస్తోందని మరియు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి రాష్ట్రం లోని అన్ని పాఠశాల లో సన్న బియ్యం తో తయారు చేసిన భోజనాన్ని అందించడం జరుగుతోందనీ తెలియజేశారు. ఇంటికి దూరంగా ఉన్న పాఠశాలల్లో చదివే పిల్లలకు సంవత్సరానికి 6,000 రవాణా భృతి కూడా మంజూరు చేసే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఒకే కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలుకు రాజీపడకుండా తల్లికి వందనం క్రింద 15 వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి పథకం వలన పాఠశాలలో విద్యార్థినులు ఉచిత బస్సు సౌకర్యం కూడా ఎంతో మేలుచేస్తోందని తెలిపారు. రాష్ట్రం లో ఉద్యోగావకాశాల పెంపు దిశగారాష్ట్రవ్యాప్తంగా మెగా డీఎస్సీ ద్వారా 16,400 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసిన ఏకైక ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని, ప్రతి నియోజకవర్గానికి సగటున 150 ఉద్యోగాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాల వృద్ధి, ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ లేఅవుట్లు ఏర్పాటు చేస్తున్నా మని, రైతులకు అండగా డ్రిప్ పరికరాల పై 90 శాతం సబ్సిడీ ఇస్తూ డ్రిప్ ఇరిగేషన్ను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ఎరువులు, విత్తనాలపై సబ్సిడీలు ఇస్తూ అన్నదాతల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. రాయచోటి నియోజకవర్గ అభివృధి పై ప్రత్యేక ప్రణాళికలతో ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందనీ, త్రాగునీటి సమస్య పరిష్కారానికి జలజీవన్ మిషన్ అన్ని పనులు రాబోయే 3 సంవత్సరాలలో పూర్తి చేస్తామని, వెలిగేల్లు నుంచి రాయచోటికి రెండో పైప్‌లైన్ త్వరితగతిన పూర్తి చేసి రాయచోటి మున్సిపాల్టీ కి నీటి సమస్య కు శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని

- మల్లూరు పాఠశాలలో లైబ్రరీ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయంతో పిల్లలకు మంచి భవిష్యత్తు నిర్మాణం
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

తెలియజేశారు,వెలిగిల్లు, శ్రీనివాసపురం రిజర్వాయర్ పనుల వేగవంతం చేసి సుమారు 60,000 ఎకరాలకు సాగునీటి మరియు త్రాగు నీటి లభ్యతను మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్ర ప్రభుత్వం చెప్పటిన నూతన జిల్లా ఏర్పాటు లో భాగంగా అన్న మయ్య జిల్లా కేంద్రంగా మన రాయచోటిని కొనసాగి ంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. వచ్చే దశాబ్దం అంతా తెలుగు రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుండేలా, ప్రతి విద్యార్థి ఉత్తమ భవిష్యత్తు కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తేనే విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుందన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ, మొబైల్ ఫోన్ల ప్రభావం వల్ల పిల్లలు తప్పుదోవ పట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున, ఇంటి నుంచి తల్లిదండ్రులు, పాఠశాల నుంచి ఉపాధ్యాయులు ఒకేసారి పర్యవేక్షణ చేస్తేనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, నిరంతరంగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లు నిర్వహిస్తూ పాఠశాలల్లో నేర్పిస్తున్న విషయాలు, విద్యార్థుల ఆవర్తన మరియు అభ్యాస స్థాయిలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతు న్నామని చెప్పారు. తొమ్మిది మరియు పదవ తరగతులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పునాది అని దాన్ని తేలికగా తీసుకోకూడదనీ సరైన గైడెన్స్, పర్యవేక్షణ లేక చదువు మానేసి తమ ప్రతిభకు విరుద్ధంగా చిన్న పనుల్లో నిమగ్నమవుతున్న ఉదాహరణలు చాలానే ఉన్నాయని, అలాంటివి జరగకుండా తల్లితండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు చర్యలు తీసుకొని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని తెలియజేశారు జిల్లాలో అమలు చేస్తున్న "మై స్కూల్-మైప్రైడ్" కార్యక్రమం ద్వారా గెజిటెడ్ అధికారులు స్కూల్‌లను దత్తత తీసుకుని, 9వ, 10వ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందిం చేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా వారి ఎదుగుదల, విజయాలు పిల్లలతో పంచుకుంటూ మంచి భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. పిల్లలు ఈ వయసులో కొన్ని సంవత్సరాలు కష్టపడితే జీవితాంతం సంతోషముగా మరియు సుఖంగా ఉంటారని, ఈ సమయాన్ని వృథా చేయకుండా, పాఠ శాలలో ఉపాధ్యాయులు నేర్పించే పాఠాలలతో మరియు తల్లితండ్రుల గైడెన్స్ తో భవిష్యత్తును దృఢంగా మార్చుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మల్లూరు పాఠశాలలో నూతన లైబ్రరీ రూమ్ కి మరియు పుస్తకాల ఏర్పాటుకు రూపాయలు 5 లక్షలు మంజూరు చేశారని మంత్రి వర్యులు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సుబ్రమణ్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో పేరెంట్స్ మీటింగ్ వేడుకలు

- హాజరైన మండలస్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్** : మండలంలోని 60 పాఠశాలలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వేడుకలు ఘనంగా జరిగాయి.మోడల్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు పూర్ణ చంద్రిక రమేష్ మాట్లాడుతు విద్యార్తుల ఉజ్వల భవిష్యత్ సాకారం కావడానికి తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉంటుందన్నారు.ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్తుల నడవడిక నిత్యం గమనిస్తూ ఉండాలని కోరారు.ఎంపిడిఓ శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు.ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పాఠశాలకు రావడం వలన విద్యార్థుల విద్యాస్థాయిలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.కస్తూర్బా పాఠశాల యందు జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ 2 రామ కృష్ణ పాల్గొన్నారు.తహసిల్దార్ తేజస్వి పాల్గొన్నారు. గుడిసివారి పల్లి ప్రాథమిక పాఠశాల యందు జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికిగాను 15 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.పెద్దమండ్యం హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో జడ్పీటిసి పేరమ్మ,దొర స్వామి, వెటర్నరీ డాక్టర్ ఉస్మాన్,ఎల్లం వారిపల్లి హైస్కూల్ నందు వెటర్నరీ డాక్టర్ చరిత పాల్గొ న్నారు.సర్పంచులు నటరాజ్ నాయక్, బాషా అన్ని పంచాయతీలయందుసర్పంచులు, ఎంపీటీసీ లు, వార్డు మెంబర్లు విద్యా కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.



# పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమన్వయం:ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లెలో తల్లిదండ్రు ల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం , విద్య, క్రీడలలో పిల్లల ప్రతిభను గుర్తించాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సూచించారు.అదే విధంగా బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ , పాఠశాల అభి వృద్ధిపై కీలక సూచనలు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చేసారు. ఓబులవారిపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంకు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు అరవ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో ఎలా చదువుకుంటున్నారు.ఇంట్లో ఎలా ప్రవర్తిస్తున్నారని అన్న విషయాలపై తల్లిదండ్రులకు పూర్తి అవగాహన ఉండాలి అని పేర్కొన్నారు. కనీసం రెండు మూడు నెలలకు ఒకసారి పాఠశాలను సందర్శించి టీచర్లతో మాట్లాడాలని, దీనివల్ల పిల్లల ప్రగతి స్పష్టంగా అర్థమవుతుందని తెలిపారు. పిల్లలు ఎక్కువ సమయం పాఠశాలల్లోనే గడుపు తారుకాబట్టి, వారి ఆసక్తులు, అభిరుచులు, విద్యపై శ్రద్ధ గురించి ఉపాధ్యాయులకు మంచి అవగాహన ఉంటుందని అరవ శ్రీధర్ అన్నారు. ప్రతి విద్యార్థి చదువు తో పాటు, కొంతమంది క్రీడలు, ఇతర రంగాల్లో కూడా మెరుగైన ప్రతిభ చూపగలరని, తల్లిదండ్రులు పిల్లల ఆసక్తి ఏ దిశలో ఉందో గుర్తించిఆదిశలో ప్రోత్సహించాలని సూచించారు. అలాగే విద్యాశాఖ మంత్రి లోకేష్ , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనపై ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా పేరు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. భోజన వసతిపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలు సుకున్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతులపై పిల్లల నుండి ఫీడ్బ్యాక్ తీసుకోవడం అవసరమని సూచించారు. కార్యక్రమం చివరలో బాల్యవివా హాల నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞను అందరితో చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కూటమి నేతలు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# చేనేత కుటుంబాలను ఆదుకుంటాం

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**సిద్ధవటం,మేజర్‌న్యూస్** : చేనేత కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటానని,చేనేతలు ఆందోళన చెందవద్దని,భరోసా కల్పించారు. వీలైనంత ఆదుకుంటామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.శుక్రవారం నాడు సిద్ధవటం మండలం మాధవరం ఉప్పరపల్లె మరియు పలు ప్రాంతాలను సందర్శించి ఇటీవల అకాల వర్షాల కారణంగా చేనేతల మగ్గాల గుంటల్లోకి నీరు చేరడంతో దెబ్బతిన్న మగ్గాల గుంతలను గ్రామాల్లో తిరిగి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం నుంచి అన్ని విధాల ఆదుకుంటామని,బాధితులకు ఆయన భరోసాని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విద్యార్థులందరూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

## రాష్ట్ర జౌళి , గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి శాఖ చైర్మన్ కేకే చౌదరి



**చిట్వేలి, మేజర్ న్యూస్** : చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం 3.0 ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర జౌళి మరియు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి శాఖ చైర్మన్ హాజరు కావడం జరిగింది. ముఖ్య అతిథిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు, పాఠశాల కమిటీ చైర్మన్ మండల మండల విద్యాశాఖ అధికారులు మొదలగు అధికారులందరూ ఘన స్వాగతం పలుకగా, పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు మరియు ఎన్సిసి విద్యార్థులు ప్రత్యేక డ్రిల్ చేస్తూ వేదిక వరకు స్వాగతం పలకడం జరిగింది. మొదటగా ముఖ్య అతిథులు కేకే చౌదరి, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు మొదలగు సిబ్బంది అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథి కేకే చౌదరి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యనభ్యసించాలని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చేలాగా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని , మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పట్టుదలతో విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచం మొత్తం మన రాష్ట్రం వైపు చూసేలా అనేక వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యంగా భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో భాగంగా నాణ్యమైన విద్యతో పాటు, పోషక విలువలతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి తల్లిదండ్రుల సమావేశాలకు తప్పకుండా హాజరైవారియొక్క ప్రగతి గురించి తెలుసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కేకే చౌదరి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై మరియు పాఠశాలలో విద్యకు సంబంధించిన విషయాలపై, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై విద్యార్థులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు కూడా కేకే చౌదరికి వారికి కావలసిన అవసరాల గురించి అభ్యర్థించారు. ముఖ్యంగా పడిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం, భోజన శాల, అదనపుటాయిలెట్ రూమ్స్,విద్యార్థులు కూర్చోవడానికి డెస్కులు ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి విన్నవించాలని కోరారు. విద్యార్థులు విన్నవించుకున్న ప్రతి ఒక్క సమస్యను పాఠశాల విద్యార్థిగా ఒక అధికారిగా తప్పకుండా నెరవేరుస్తానని కేకే చౌదరి విద్యార్థులకు మాట ఇవ్వడం జరిగింది. విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం తినడం జరిగింది.కేకే చౌదరి,ప్రతిభ కనబరిచినస్కౌట్అండ్ గైడ్ విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. టేక్ వాండో నందు రాష్ట్ర స్థాయి లో మూడో స్థానంలో నిలిచిన పాఠశాల విద్యార్థి కుసుమితను అభినందించడం జరిగింది.అలాగే ప్రభుత్వ విద్యార్థులకు అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కానుక ఎగ్జిబిషన్ను అతిథి వచ్చిన అధికారులు నాయకులు సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు సుహాసినీ ,గీతా రాణి 6వ.తేదీ నుంచి మొదలవునున్న పదవ తరగతి యాక్షన్ ప్లాన్ గురించి మై స్కూల్ - మై ప్రైడ్ గురించి, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వేదిక పైనుంచి వివరించడం జరిగింది.చివరగా కార్యక్రమంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మరక్షణ విద్యలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఖాజా మొయిద్దీన్, ఈశ్వరయ్య సిఆర్పి చంద్ర, పాఠశాల కమిటీ చైర్మన్ శివశంకర్ రాజు వైస్ చైర్మన్ జయ లలీత, పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్,శివ నారాయణ,భాస్కర్ రెడ్డి సుహాసిని,ఎన్సిసిఆఫీసర్ రాజశేఖర్,స్కౌట్ మాస్టర్ చిన్నబాబుమొదలగు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులుతోరాజకీయప్రముఖులు లారీ సుబ్బరాయుడు,నాగార్జున,లాయర్బాలాజీ,రామాంజనేయులు, చిట్వేలి వ్యవసాయ అధికారి సుధాకర్, హాస్టల్వార్డెన్లుమొదలగువారుపాల్గొనడం జరిగింది.



# విద్యలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా పోటీపడాలి



**ములకలచెరువు, మేజర్న్యూస్** : ములకలచెరువు మండలంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ 3.0 టీచర్స్ ఆత్మీయ సమావేశంలో తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పోతుల సాయినాథ్ అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు మరియు మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు.పాఠశాలకు సిమెంట్ రోడ్డు,తాగునీటి వాటర్ ప్లాంట్, పాఠశాల ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ కోరగా పై అధికారులతో చర్చించి మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి సంపత్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రదీప్,సీఐ వెంకటేశులు,ప్రిన్సిపల్ కవిత,స్కూల్ కమిటీ చైర్మన్ కృష్ణ కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్రహమత్ బి,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** బి.కొత్తకోట మండలం మండలంలోని ఆదర్శ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగానిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గౌడ్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట ప్రదీప్ కుడుము శ్రీనివాసులు బంగారు వెంకటరమణ స్కూల్ చైర్మన్ వెంకటరమణ మున్సిపల్ కమిషనర్ పల్లవి మండల విద్యాశాఖ అధికారి విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ మండలంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్మీటింగ్లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ప్రజలుపాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాలపూర్వ విద్యార్థులు అందరూ కలిసి పాఠశాలఅభివృద్ధికిసహాయపడాలనికోరారువిద్యార్థులనుఉద్దేశించి ప్రసంగించారు,అభివృద్ధికిప్రభుత్వంతీసుకుంటున్నచర్యల గురించి వివరించారు. ఆదర్శ పాఠశాలప్రిన్సిపల్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బిఎస్ లిషా నందిని, శ్రీనివాసులునాయక్,రామకృష్ణ,పద్మావతి,కనిమయిహనుమంత్రెడ్డి,కేశవులు పాఠశాలవిద్యార్థులతల్లిదండ్రులుపాఠశాలయాజమాన్యకమిటీసభ్యులు పాల్గొన్నారు.

# పీలేరు జ్యోతిరావు పూలే గురుకులంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన పేరెంట్-టీచర్ మీట్



**పీలేరు మేజర్ న్యూస్** : పీలేరు జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పేరెంట్-టీచర్ మీట్ 3.0 విద్యా-విలువల సంగమంగా ప్రతిభావంతంగా సాగింది.విద్యార్థులవిద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసం, పాఠశాల సమగ్రాభివృద్ధి వంటి అంశాలపై తల్లిదండ్రులు, గురువుల మధ్య అవగాహనను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై పాఠశాల కార్యక్రమాలకు తమ మద్దతును తెలిపారు.సమావేశంలో గత విద్యా సంవత్సరంలో వివిధ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉత్తమ ప్రగతి పత్రాలు తల్లిదండ్రుల చేతుల మీదుగా అందజేయడం విశేషం. విద్యార్థుల పట్టుదల, కృషిని ప్రశంసించిన పాఠశాల ప్రిన్సిపాల్ ఫక్రున్నీషా మాట్లాడుతూ, “పిల్లలుకుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికి కూడా ఆశాకిరణాలు. విద్య అనే శక్తి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుంది. క్రమశిక్షణ, నిరంతర ప్రయత్నం ఉంటే విజయాలు తప్పవు” అన్నారు.తరువాత ప్రసంగించిన పేరెంట్ కమిటీ చైర్పర్సన్ విజయకుమారి, వైస్ చైర్పర్సన్ వెంకటేష్ తల్లిదండ్రులు-గురువుల పట్ల గౌరవం, విలువల ఆచరణ వంటి అంశాలను విద్యార్థుల్లో పెంపొందించాలని సూచించారు. ఈ కాలంలో సాంకేతికవినియోగంపై జాగ్రత్త అవసరమని, ముఖ్యంగామొబైల్ఫోన్లకు దూరంగా ఉంటే విద్యపై మరింత దృష్టి పెట్టగలరని పేర్కొన్నారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో లక్ష్యసాధన దిశగాఆత్మ విశ్వాసంతోముందుకు సాగాలని విద్యా ర్థులను ప్రోత్సహించారు.కార్యక్రమంలో విద్యా ర్థులు తమ తల్లిదండ్రులకుపాదపూజ చేసి ఆశీర్వా దాలు తీసుకోవడంకార్యక్రమానికి భావోద్వేగాన్ని జోడించింది. కుటుంబం-పాఠశాలల మధ్య అనుబంధాన్ని మరింతబలపరిచేఈఘట్టం తల్లిదండ్రులను ఎంతో ఆనందపరిచింది.పాఠశాలఅభివృద్ధి కోసం దాతలు రవి,లావణ్యముందుకువచ్చి సహాయాన్ని ప్రకటించడం సభలో అందరి ప్రశంసలు అందుకుంది.

# బీరంగి ఉన్నత పాఠశాలలో మెగా పీటీఎం 3.0

## - హాజరైన డిప్యూటీ ఎంపీడీవో వి.శ్రీనాథ్ రెడ్డి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** బి.కొత్తకోట మండలం బీరంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం మెగా పేరెంట్స్ మీట్ 3.0 ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ఎంపీడీఓ వి.శ్రీనాథ్ రెడ్డి హాజరయ్యారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు.ప్రతి పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను చక్కగా సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఇందులో భాగంగా హెడ్ మాస్టర్ పి.మునుస్వామి విద్యార్థుల తల్లిదండ్రులు నుండి సలహాలు తీసుకున్నారు.విద్యార్థులతో తల్లిదండ్రులతో పరస్పర చర్చలు జరిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఎన్.రెడ్డెప్ప,వైస్ చైర్మన్ లక్ష్మీదేవి,సభ్యులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరియు సిఆర్పీ టి.రమేష్ పాల్గొన్నారు.



# తల్లిదండ్రులకు బిడ్డల భవిష్యత్తే ప్రధానం



**నందలూరు మేజర్న్యూస్:** నందలూరు మండలం లోని నాగిరెడ్డి పల్లి మరియు బి సి గురుకుల పాఠశాల లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగాయి. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ బిడ్డల భవిష్యత్తు గురించే ఆలోచిస్తుంటారని, బిడ్డల భవిష్యత్తు కన్నా వారికి మరేదీ ప్రధానం కాదని వారు అన్నారు. నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన శుక్రవారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ అమరేశ్వరి, విశిష్ట అతిథిగా మండల విద్యాశాఖ అధికారి అనంత కృష్ణలు విచ్చేసి ప్రసంగించారు. బిసిగురుకుల నందు ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, ఎంపీడీవో ప్రసాద్ లు హాజరు అయ్యారు. విద్యార్థులసాంస్కృతికకార్యక్రమాలు అలరించాయి. పిల్లల భావి జీవితానికి విద్య ఎంతగానో తోడ్పడుతుందని, బిడ్డలు ఏ విధంగా విద్యను అభ్యసిస్తున్నారో తెలుసుకొని వారి ఉన్నతికై ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు పాటుపడాలని వారు కోరారు. సంస్కారముతో కూడుకున్న క్రమశిక్షణవిద్యార్థుల విద్యార్జనకు దోహదపడుతుందని అందుకు తల్లిదండ్రులైన మీరు ఉపాధ్యాయులమైన మేము కలిసి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులుగంగనపల్లివెంకటరమణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీచైర్మన్,వైస్చైర్మన్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి బాధ్యత తీసుకోవాలి

పోతు గుంట రమేష్ నాయుడు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నేడు మెగా పిటిఎం 3.0 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల్లి మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ప్రభుత్వ నిర్ణయంలో ఇది ఒక మంచి శుభపరిణామం తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలా చదువుతున్నారు, పాఠశాల పరిసరాలు ఎలా ఉన్నాయి, తరగతి గది ఎలా ఉన్నది ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు చక్కగా వివరిస్తున్నారా లేదా పాఠశాల పరిశుభ్రత వీటన్నిటి పైన అవగాహన చేసుకుంటూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు తెలుసుకొని పిల్లల పట్ల ప్రేమతో మెలగాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాన బాధ్యత పిల్లల పట్ల తీసుకోవాలని, పాఠశాలలో ఉన్నంతసేపు ఉపాధ్యాయులు పిల్లల పట్ల మంచి దృక్పథంతో ఒక పాసిటివ్ మూమెంట్తో పిల్లలను ప్రోత్సహించాలని, అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల ప్రేమతో వ్యవహరించాలని, చరవాణికి దూరంగా ఉండేటట్టు చూసు కోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల ఉందని వారన్నారు. మన గర్ల్స్ హై స్కూల్ పీఎం శ్రీ కార్యక్రమానికి ఎంపిక కావడం చాలా శుభ పరిణామం అని, దీనివల్ల ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ యంగ్ ఇండియా ఈ కార్యక్రమం పిల్లలకు నైపుణ్యంలో శిక్షణ ఇస్తూ భవిష్యత్తులో వారికి ఇంటి దగ్గర నుంచే ఉపాధి పొందే విధంగా ఇవి ఎంతో ఉపయోగపడతాదని, ముఖ్యంగా అల్లికలు డెకరేషన్ ఐటమ్స్ ఇతర పిల్లలకు ఏది ఇష్టమైతే వాటిని నేర్పించే బాధ్యత ఈ స్కీం ద్వారా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మార్వో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ గారు మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమంలో భాగంగా నన్ను గర్ల్స్ హైస్కూల్ కు అధికారిక వేయడం తరచూ నేనిక్కడికొచ్చి పిల్లలను పరిశీలించడం వెనుకబాటు గురైన పిల్లలను పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు బడికి సక్రమంగా వచ్చేటట్టు చూడాలని ఎక్కువమంది ఆప్షన్ అవుతున్నా కారణంగా పిల్లలు చదువులో వెనుకబాటు అవుతున్నారని కావున దీని దృష్టిలో పెట్టుకొని పిల్లలందరినీ కూడా తల్లిదండ్రులు ప్రతిరోజు బడికి పంపితే ఉపాధ్యాయులు మంచి విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యారాలు జయలక్ష్మిపాఠశాలతల్లిదండ్రులకమిటీ అధ్యక్షురాలు లతా ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రమణరమణయ్యజయలక్ష్మి తదితరులు పిల్లల తల్లిదండ్రులుపిల్లలుపాల్గొన్నారు. పిల్లలకు ఆత్మ రక్షణవిషయంలోశిక్షణ స్కూల్లో ప్రతిరోజు నాలుగు నుంచిఆరుగంటలవరకుఐటి శిక్షణ అందించడం జరుగుతుందని పాఠశాల వారు తెలిపారు.



# మార్గశిర పౌర్ణమి వేళ శ్రీ వాల్మీకి మహర్షికి విశేష పూజలు

– హాజరైన టిడిపి సీనియర్ నేత సుకుమార్ బాబు



**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం రాత్రి పుంగనూరు పట్టణం,ముడియప్ప సర్కిల్ నందు గల శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,విశ్రాంత విజిలెన్స్ డీఎస్పీ సుకుమార్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గశిర పౌర్ణమి ఎంతో పవిత్రమైందన్నారు.ఇందులో భాగంగా శ్రీరాముడి జీవితాన్ని రామాయణంగా మలచిన వాల్మీకి మహర్షికి పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయమని,ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు.ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజారంజక పాలన అందిస్తున్నారని, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపుతోందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుఅద్దాల నాగరాజ,ఎం.రెడ్డెప్ప,కే.శ్రీనివా సులు,ఆర్.కె.రెడ్డెప్ప ,ఏ.కృష్ణప్ప, మేస్త్రి శ్రీనివాసులు,టి.నరసింహులు వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీలో ఓబీఈపై జాతీయస్థాయి వర్క్‌షాప్

– ప్రారంభించిన వైస్ ఛాన్సులర్ డాక్టర్ సి.యువరాజ్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల అధ్యాపకుల కోసం "అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ (ఓబీఈ)"పై రెండు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్ ను శుక్రవారం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ నాథన్ మరియు పాలిటెక్నిక్ అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలల విద్యా నాణ్యతను పెంపొందించడంలో ఎన్.బి.ఏ మరియు న్యాక్ గుర్తింపు ఎంతో కీలకమని,ఎన్.బి.ఏ ప్రధానంగా టెక్నికల్ ప్రోగ్రాంలకు అక్రిడిటేషన్ ఇస్తూ,కోర్సులు అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ విధానంలో నడుస్తున్నాయనే అంశంపై దృష్టి పెడుతుందన్నారు.న్యాక్ గుర్తింపు మాత్రం మొత్తం సంస్థ పనితీరును అంచనా వేసి,పాఠ్య ప్రణాళిక,బోధన–అభ్యాసం, పరిశోధన,మౌలిక వసతులు,విద్యార్థి సేవలు వంటి అంశాలను పరిశీలించి రేటింగ్ ఇవ్వడం ద్వారా అక్రిడిటేషన్ పొందిన కళాశాలలకు పరిశ్రమలతో అనుబంధం పెరగడం,ఉద్యోగావకాశాలు మెరుగు పడడం,ప్రభుత్వ నిధులు పొందే అవకాశం పెరగడం వంటి ప్రయోజనాలు లభిస్తాయ న్నారు. అనంతరం డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ అధ్యాపకులు పాఠాలు బోధించడమే కాకుండా విద్యార్థులు ఎంతవరకు అర్థం చేసుకున్నారో తెలియడం ద్వారా బోధనా నాణ్యతను మెరుగు పరుచుకోవచ్చునన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులకు బోధనా విధానాల్లో నూతన ఆవిష్కరణలు,విద్యార్థుల నేర్పుదల పద్ధతులు,కోర్స్ అవుట్‌కమ్,ప్రోగ్రాం అవుట్‌కమ్ రూపకల్పన, అకడమిక్అక్వాలిటీ మెరుగుదల వంటి అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలల నుండి 80 మందికిపైగా అధ్యాపకులు పాల్గొన్నారు.



# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఆనంద్ యాదవ్



**మదనపల్లెరూరల్,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని మదనపల్లె పట్టణానికి చెందిన ఏపీ యాదవ సంఘం అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది తుర్లు ఆనంద్ యాదవ్ శుక్రవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తుర్లు ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు. బీసీలకు అండగా నిలవాలని ఆయన కోరగా,అన్ని సామాజిక వర్గాలకి వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని హామీ ఇచ్చారన్నారు.త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు 2029 శాసనసభ ఎన్నికల్లో యాదవులకు ప్రాధాన్యతనివ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు.2019 ఎన్నికలలో బీసీలకు సముచిత స్థానం కల్పించామని, బీసీలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపినేనని ఆయన వివరించారన్నారు.వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత హుందాతనం కలిగిన నాయకుడని,రాజకీయాలలో యువతకు ఆయన ఐకాన్ లాంటి వారని కొనియాడారు.ఆయన సూచనలు,సలహాలు తనకు ఎంతో దోహదపడతాయని స్పష్టం చేశారు.

# మహిళా సంఘాలకు 42 కోట్ల రుణాల

ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని ఐకెపి కార్యాలయంలో శుక్రవారం ఏపీఎం గంగాధర్ మరియు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 594 మహిళా సంఘాలకు ఇండియన్ బ్యాంకు ద్వారా 2025–26 ఆర్థిక ఏడాదికి రూ 42 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఇప్పటికే 252 సంఘాలకు రూ 22 కోట్లు రుణం పంపిణీ చేశామని మరో 60 సంఘాలకు రూ 11 కోట్లు పంపిణీ జరుగు తుందన్నారు. ఏపిఎం గంగాధర్ మాట్లాడుతూ శ్రీనిధి ద్వారా 7 కోట్ల రుణాల పంపిణీకి గాను ఇప్పటికి రూ 4.72 కోట్లు పంపిణీ జరిగినట్లు చెప్పారు. పాల డైరీలో 6100 లీటర్ల పాల సేకరణ జరుగుతుందని పాల ఉత్పత్తి దారులకు సైతం బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీకి సహకరించిన బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఏపీఎం తోపాటు సీసీలు, మండల సమైక్య సభ్యులు, మహిళా సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్ అమరావతి,పాల డైరీ సి.సి సుజాత, సి.సి.లు రమణ ,కత్తి నరసింహులు, భాష,ఆదిలక్ష్మి, , సంఘమిత్రలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రాయచోటి వాస్తవ్యులు బండపల్లి బసన్న 5 వ వర్ధంతి సంధర్భంగా ఆయన కుమారులు బండపల్లి భాను ప్రసాద్,బండపల్లి భాను ప్రకాష్ ల ఆర్థిక సహాయంతోఈ మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ తెలిపారు.అనంతరం దాతలు బండపల్లి భాను ప్రసాద్,బండపల్లి భాను ప్రకాష్ మాట్లాడుతూ ఈరోజు మా తండ్రి బండపల్లి బసన్న 5 వ వర్ధంతి సంధర్భంగా నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి,జి.రామ్ కుమార్ పాల్గొన్నారు.

# మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం,మేజర్‌న్యూస్ :** మండలంలోని దేవగుడిపల్లి గ్రామం నందు గల కస్తూర్బా గాంధీ బాలికల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మేఘ పేరెంట్ మీటింగ్‌లోపాల్గొని విద్యార్థులతో ముచ్చటించి, విద్యార్థులకు ఇచ్చిన లెర్నింగ్ టూల్స్ ను పరిశీలించిన మంత్రి మండిపల్లి లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరీక్షించి,ఎలా నేర్చుకోవాలో వారికి వివరించిన మంత్రి...మంత్రినారాలోకేష్ విద్యాశాఖలోఅమలుచేస్తున్న వివిధ సంస్కరణల్ని గురించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రికి విద్యార్థులు అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు.



## పెనగలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్



పెనగలూరు,మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు టీచర్స్ పేరెంట్స్ ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశం నందు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో మా కళాశాల నందు ఉత్తమ ఫలితాలు సాధించామని అలాగే ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం కృషి చేస్తామని తెలిపారు అదేవిధంగా విద్యార్థుల ప్రవర్తనలో మార్పు గమనిస్తే తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకురావాలని తల్లిదండ్రులకు సూచించారు అలాగే విద్యార్థులు ఇంటికొచ్చిన తర్వాత వారికి మొబైల్ ఫోన్లు ఇవ్వద్దని సూచించారు కళాశాల విద్యార్థులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం చేసి చూపించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు నాగేంద్ర కుమార్,రవి, రాణి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెనగలూరు చెరువును కాపాడండి



పెనగలూరు, మేజర్‌న్యూస్ :అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలంలోని పెనగలురు చెరువులో కొద్ది రోజులుగా సిద్ధవరం పంచాయితీకి చెందిన కొందరు వ్యక్తులు చెరువుని కబ్జా చేసి ఆక్రమించి పైప్ లైన్ వేసి దాదాపు 100 ఎకరాలు ఒరి పంటలకు నారు పోసారని ఇప్పుడు ఆ కబ్జాలు వల్ల చెరువు అభివృద్ధి పని పూర్తిగా ఆగిపోయే అవకాశం ఉందని ఈ చెరువు వల్ల కొన్ని వందల కుటుంబాలు ఆధారపడిక ఉన్నాయని కావున ఆ పైప్ లైన్ తొలగించి చెరువును కబ్జా చేసిన కబ్జాదారుల పైన భూ ఆక్రమణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అభినేని రామ సుబ్బానాయుడు పెనగలూరు తహసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది తెలియజేశారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

### కోఆర్డినేటర్ అనూష

సుండుపల్లె మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలనిన్యాచురల్‌ఫార్మింగ్ కోఆర్డినేటర్ అనూష తెలిపారు. మండలంలోని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ ఈడిగ పల్లెలో విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులతోకలిసి శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించాలంటే ప్రకృతి వ్యవసాయం తప్పని సరిగా చేయాలని తెలిపారు. సమాజంలో అనేక రకాల రసాయనాలతో కూడినకూరగాయలు,పండ్లుప్రజలకుఅవసరమైనకూరగాయలు పండిస్తున్నారని, ఇది తినడం వలన అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం గ్రామస్తులు ఇంటి ఆవరణలో పెరట్లో వేసిన కూరగాయ తోటలను పరిశీలించారు. ముఖ్యంగా రైతులు వేరుశనగ సాగు చేసేటప్పుడు ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించాలనివాటిగురించివివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలుపావని, జనసేన నాయకులు రామ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.




# విద్యే అసలైన సంపద



సుండుపల్లె మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న మెగా పేరెంట్ మీటింగ్ కార్యక్రమాల్లో భాగంగా సుండుపల్లి మండల ప్రాథమిక పాఠశాల టిడిపి నాయకులు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమములో మాలెపాటి శివరామ నాయుడు మట్లాడుతూ"విద్య అంటే కేవలం మార్కులు సంపాదించడం కాదు. విద్య అనేది విజ్ఞానాన్ని, వివేకాన్ని, బాధ్యతాయుతమైన పౌరత్వాన్ని నేర్పే ఒక యజ్ఞం." మీ పిల్లల జీవితంలో అత్యంత కీలకమైన అంశం విద్య. మనం ఎంత ఆస్తి సంపాదించినా, అది రేపు పోవచ్చు. కానీ, మనం అందించే మంచి విద్య వారి జీవితాంతం వెన్నంటి ఉండి, ఒక గొప్ప ఆయుధంలా రక్షిస్తుంది. ఈ రోజు మనం ఇక్కడ పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో ఉన్నాం అంటే, విద్యార్థి యొక్క అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇద్దరూ సమాన భాగస్వాములు అని గుర్తించడానికే.మీరే వారి మొదటి గురువులు: పాఠశాలలో ఉపాధ్యాయులు మూడు గంటలు బోధిస్తే, మిగిలిన సమయమంతా పిల్లలు మీతోనే ఉంటారు. మీ మాట, మీ ప్రవర్తన, మీ నడవడిక... అన్నీ వారికి పాఠాలే. మన టీడీపీ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ చెబుతారు – "రాష్ట్ర భవిష్యత్తు మన బడుల లోనే ఉంది". మెరుగైన మౌలిక సదుపా యాలు, నాణ్యమైన బోధన, మరియు ఆధునిక సాంకేతికతను విద్యార్థులకు అందించడానికి మేము కట్టుబడి ఉన్నాం. ఉపాధ్యాయులు: మీరు కేవలం సిలబస్ పూర్తి చేసేవారు కాదు. మీరు రేపటి నాయకులను, డాక్టర్లను, ఇంజనీర్లను, గొప్ప పౌరులను తయారుచేసే శిల్పులు. మీ నిబద్ధతకు ధన్యవాదాలు. మన పార్టీ ఇంచార్జ్ అయిన జగన్ మోహన్ రాజు ఎప్పుడూ ప్రజల పక్షపాతి. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆయన విశ్రమించరు. మీరందించే ప్రతి సమస్యనూ నేను స్వయంగా జగన్ మోహన్ రాజు దృష్టికి తీసుకువెళ్లి, వారితో మాట్లాడి, ఆ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా నేను చూసుకుంటాను. ఈ విషయంలో మీకు పూర్తి భరోసా ఇస్తున్నాను!" మంచి నీటి సౌకర్యం కావచ్చు, టాయిలెట్స్ మెయింటెనెన్స్ కావచ్చు, సరిపడా బెంచీలు లేకపోవడం కావచ్చు, లేక తరగతి గదుల మరమ్మత్తులు కావచ్చు – మీ దృష్టికి వచ్చిన ఏ చిన్న సమస్య ఉన్నా సరే, దయచేసిమాకుతెలియజేయండి."ఈ కార్యక్రమంలో సుండుపల్లి క్లస్టర్ ఇంచార్జ్ మాజీ ఎంపీటీసి మోహన్ బాబు నాయుడు రాజంపేట అధికార ప్రతినిధి సోంపల్లి కిరణ్ కుమార్ నాయుడు, ఎల్వి రమణ, చంద్రమౌళి షేక్ ఇస్మాయిల్, సురేష్, శివకుమార్, వరుణ్ పాల్గొనడం జరిగినది

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు విశేష స్పందన



వీరబల్లి, మేజర్ న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరబల్లి నందు నేడు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమం చాలా ఘనంగా ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి ఎంఈఓ కృష్ణయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల యొక్క సామర్థ్యత వారి యొక్క రోజు వారి హాజరు శాతం పిల్లల నడవడిక పరి తీరు తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలియజేశారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అజంతుల మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని సాధన చేయాలని దాని ద్వారా ఫలితాలు పొందగలరని తెలియజేశారు అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసు రఘురామయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్య నేర్చుకోవాలని తల్లిదండ్రులు కూడా పిల్లల్లో క్రమశిక్షణ పెద్దలను గౌరవించే విధానాన్ని తీసుకురావాలని పరీక్షలు దగ్గర ఉన్నందువల్ల కూర్చోబెట్టి చదివించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపన్యాసాలు ఇవ్వడం తల్లిదండ్రులు ప్రభుత్వం కల్పించిన వసతుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది అనంతరం పిల్లలకి అలాగే తల్లిదండ్రులు అందరికీ కూడా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్యాం సుందర్ రెడ్డి, అరుణమ్మ,చంద్రశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి,రమేష్ రాజు, భాస్కర్, ప్రసాద్,రాధాకృష్ణ, చంద్రకళ , వసుంధర విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బాల్య వివాహాల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాం

### – పోర్డ్ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ పిలుపు




మదనపల్లె,మేజర్‌న్యూస్ : బాల్యవివాహాల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమని పోర్డ్ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ ప్రకటించారు.శుక్రవారం పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడంలో భాగంగా ఒక వీడియోను స్థానిక జడ్పీ హైస్కూల్ నందు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ పెరిగినప్పటికి బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయన్నారు.సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎక్కువగా ఉండడం వల్ల పదవ తరగతిలోనే ప్రేమ అంటూ ఇంటి నుండి వెళ్లిపోవడం వల్ల తల్లితండ్రులు అడ పిల్లలకు చిన్న వయసులోనే వివాహాలు చేస్తున్నారన్నారు.బాల్య వివాహలపై పిల్లలు,పెద్దలకు పరిపూర్ణ అవగాహన కల్పించాలనే ఆలోచనతో వీడియోల ద్వారా చైతన్యం తీసుకురావడం కోసం పోర్డ్ సంస్థ తక్కువ నిడివి గల వీడియోను విడుదల చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పోర్డ్ డైరెక్టర్ జిల్లా లలితమ్మ,ఎమ్మెల్యే షాజహాన్ బాషా,శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ చౌదరి మరియు కార్యకర్తలు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు,ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ సుభాషిణి,నరసింహులు పాల్గొనడం జరిగింది.

# ఏపి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం

### – మంత్రి నారా లోకేష్ చొరవ అభినందనీయం – తెలుగుదేశం నేత ఆర్.జె.వెంకటేష్ ప్రశంసలు



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : ఏపి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం రాచవేటివారిపల్లె ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీట్ కి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి,విద్యా ప్రమాణాలు మెరుగు,మధ్యాహ్న భోజనంలో నాణ్యత వంటి అంశాలపై చర్చించడానికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి మెగా పేరెంట్స్ మీట్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.పేద విద్యార్థుల చదువు భారం కాకూడదనే గొప్ప సంకల్పంతో మంత్రి నారా లోకేష్ బాబు తల్లి వందనం పథకం ద్వారా ప్రతి ఇంటిలో ఎంతమంది చదువుకుంటున్నారో అందరికీ తల్లి ఖాతాలలోకి ఒక్కొక్కరి రూ.13 వేలు జమ చేస్తోందని కొనియాడారు.ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని,చక్కగా చదుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.గతంలో రాచవేటివారిపల్లె,మాచిరెడ్డి గారిపల్లెల్లో ప్రాథమిక పాఠశాలలు ఉండేవని అప్పట్లో తాను సర్పంచిగా వాటి అభివృద్ధికి విశేష కృషి చేయడం జరిగిందని గుర్తుచేశారు.గతంలో ఆర్థిక స్తోమత సరిగ్గా లేని కారణంగా చాలా మంది విద్యను అభ్యసించ చలేకపోయా రన్నారు.ఇప్పుడు ఆ పరిస్థితి లేదని,పాఠశాలకు వెళ్లే ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం,మధ్యాహ్న భోజనం ద్వారా నాణ్యమైన భోజనంతోపాటు మౌలిక సదుపాయాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. విద్యార్థుల సన్మార్గంలో నడిపించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ చూపాల న్నారు. అదేవిధంగా పేరెంట్స్ మీటింగ్‌కి హాజరై అమూల్యమైన సలహాలు అందించాలనికోరారు.కార్యక్రమంలోసర్పంచ్‌మధు,గ్రామకమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, నరసింహారెడ్డి,వేణు,గుర్రప్ప,ఉదయ్ కుమార్, శివకృష్ణ,బాబు రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు,అధ్యాపకుల సమావేశం

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – ఘనస్వాగతం పలికిన ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా విధానంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మెగా పిటిఎంప్రోగ్రాంలోభాగంగాతల్లిదండ్రులు, అధ్యాపకులు విద్యార్థుల కలయికతో ఘనంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణ మూర్తి అధ్యక్షతన 400 మంది వరకు పేరెంట్స్ మరియు విద్యార్థులు పాల్గొని విద్యావిషయాలలోసమస్యలపరిష్కార అవగాహన,ఉత్తమఫలితాలసాధనవిద్యార్థులకు తల్లిదండ్రుల యొక్క బాధ్యత ఉపాధ్యాయులకు పరిశీలన



ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఎలాంటి విధి ,విధానాలను పాటించాలనే అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా విద్యార్థులకుతల్లిదండ్రులకు ప్రభుత్వము అందించే అనేక సహాయ కార్యక్రమం,తల్లికి వందనం,ఉచిత పాఠ్య పుస్తకాలు,నోటుబుక్కులు మధ్యాహ్న భోజనం,కోడిగుడ్లు,పరీక్ష పేపర్లు ,ప్రాక్టికల్ రికార్డులు ప్రాక్టికల్ మాన్యువల్స్ పోటీ పరీక్షలకు ఎంసెట్ మెటీరియల్ వంటివి ప్రభుత్వము విద్యార్థులందరికీ సరఫరా చేసిందని ప్రభుత్వము విద్యాభివృద్ధి ద్వారా కుటుంబ అభివృద్ధి,రాష్ట్ర అభివృద్ధి సాధించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు,విద్యాశాఖ మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా విధానంలో గొప్ప అభివృద్ధిని సాధించడానికి పేరెంట్ టీచర్ మీటింగును ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ



అనుభవాలను తాము పొందిన ప్రయోజనాలను పేర్కొన్నారు.తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో అనేకమంది ప్రసంగించారు.ప్రభుత్వం అందించే సహాయ,సహకారాలతో కళాశాలలో మంచి ఫలితాల సాధనతో ఉత్తమ కళాశాలగా కళాశాలను తీర్చిదిద్దుతున్నామని,జిల్లాలో ప్రథమ,ద్వితీయ స్థానాలు కళాశాల గత మూడు సంవత్సరాలుగా సాధిస్తున్నదని ప్రిన్సిపాల్ అధ్యాపకులు,విద్యార్థులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చాలా ఉత్సాహంగా,ఉల్లాసంగా పాల్గొన్న తల్లిదండ్రులు, విద్యార్థులు అధ్యాపకులు విద్యార్థి మెరుగుదలకు సమిష్టిగా కృషి చేస్తామని ప్రమాణం చేశారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

ప్రాథమిక విద్య నుండి అది అలమరుచుకోవాలి – చిట్వేలి ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని అందుకు ప్రాథమిక విద్య నుండి అది అలమరుచుకోవడం విద్యార్థుల ఎదుగుదలకు దోహదపడుతుందని. చిట్వేలి ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి,



వెల్లడించారు. శుక్రవారం, చిట్వేలి లోని ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న 3.0 తల్లిదండ్రులు విద్యార్థులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూవిద్యార్థులు వారికి కావలసిన ఆట వస్తువులు వంటి వాటిపై మక్కువ చూపుతూ చదువు పట్ల కూడా అదే శ్రద్ధ చూపేలా ఉపా ధ్యాయులు చొరవ ప్రాధాన్యతను సంతరించు కుందన్నారు. ప్రాథమిక విద్య నుండి విద్యార్థులు మెలుకువలు తెలుసుకున్నప్పుడే విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ఉపాధ్యాయులు విద్యాభ్యాసం చేయించిన తగిన జాగ్రత్తలు పిల్లలకు అందించాల్సినబాధ్యతకూడా తల్లిదండ్రులపై ఉందన్నారు.



అనంతరం అక్కడే ఉన్న ఉర్దూ పాఠశాలను, మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించారు.సమస్యలనుఅడిగితెలుసుకున్నారు. వంటగది మార్పుకు సహకరి స్తామని ఆయన తెలియజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయినీ రా లు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

వరి నాటు పై రైతులకు అవగాహన – ఏవో స్రవంతి

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలో రైతులకు రబీ పంటకు గాను కే సిక్స్ రకం 660 క్వింటాలు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో స్రవంతి తెలిపారు.ఈ సందర్భంగా ఏవో స్రవంతి మండలంలోని ఆర్బికె కేంద్రాలలో రైతులకు వేరుశనగ సబ్సిడీ విత్తన కాయలు అధికారు మరియు ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయ బోర్లు, ప్రాజెక్ట్ ఆయకట్టులోని పాస్ బుక్లు ఉన్న రైతులకు పంపిణీ చేస్తున్నామని రబీలో ఆరుతడి పంటల సాగు చేసే రైతులు సబ్సిడీ విత్తన కాయలు మండలంలోని ప్రతి ఆర్బిక కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఏవో స్రవంతి ములకలచెరువు సమీపంలో వరి పంట నాటుతున్న రైతులు వద్దకు వెళ్లి వరి నాటే విధానం పై రైతులకు అవగాహన కల్పించారు.



# గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సస్పెండ్

– వైద్యసేవలు అందించబడవని బ్యానర్ ఏర్పాటు – జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య శుక్రవారం మదనపల్లిలోని గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌ను పూర్తిగా సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద ఇక్కడ ఎటువంటి వైద్యసేవలు అందించబడవని స్పష్టంగా తెలియజేస్తూ బ్యానర్ ఏర్పాటు చేశారు.అలాగే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఉత్తర్వులను ఆసుపత్రి గేటు వద్ద అతికించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్



విష్ణువర్ధన్ రెడ్డి,ప్రభాకర్,శాంతి,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.దీనిపైడాక్టర్‌లక్ష్మీ నరసయ్య స్పందిస్తూ 2025 నవంబర్ 11వ తేదీన పత్రికల్లో ప్రచురిత మైనకిడ్నీమార్పిడి (కిడ్నీ రాకెట్) వార్తల ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నతస్థాయి విచారణ కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ నిర్వహించిందని తెలిపారు. విచారణ కమిటీ ఇచ్చిన నివేదికలో గ్లోబల్ ఆసుపత్రి నిర్వహణలో అనేక లోపాలు,నిబంధన ఉల్లంఘనలు ఉన్నట్లు వెల్లడైందని తెలిపారు. కావున ఆసుపత్రికి షోకాజ్ నోటీస్ పంపించగా,వారు సమర్పించిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో పూర్తి వివరాలను జిల్లాకలెక్టరుకినివేదించామని చెప్పారు.దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌ను సస్పెండ్ చేయడం తప్పనిసరిఅయిందనిడాక్టర్ నరసయ్య పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే జహాకి పడిపూజ ప్రసాదం అందజేసి ఘనసన్మానం

– అయ్యప్ప స్వామి ఉత్సవ కమిటీ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** స్థానిక శాసనసభ్యులకు ఎంతో పవిత్రమైన పడిపూజ మహొత్సవం ప్రసాదాన్ని అందజేసి శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.అదేవిధంగా ఈనెల 11న జరిగే గ్రామోత్సవానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ పడిపూజ మహొత్సవం చాలా ఘనంగా నిర్వహించారని,గ్రామోత్సవంలో కూడా భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకున్నా మతసామరస్యాలకు అతీతంగా నిర్వహించాలని సూచించారు.గ్రామోత్సవంలో తప్పకుండా పాల్గొంటానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు జర్మన్ రాజు,భగవాన్, శివమూర్తి, ఏఎంసి వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,బొమ్మిశెట్టి పురుషోత్తం,రామిశెట్టి నీలకంఠ,జెసిబి మధుసూదన్ రెడ్డి మరియు గురుస్వాములు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

– ఎంపియుపి పడమర పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎం.పీ.యూ.పీ స్కూల్ పడమరలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించుకున్నారు.ఇందులో భాగంగా మంచినీటి కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి స్కూల్ ఆవరణంలో నీటి కోసం వసతులు ఏర్పాటు చేసిన దాత లక్ష్మీనారాయణ ఆయన తండ్రి రాజన్న,లక్ష్మీనారాయణ కుమారుడు నందన్ కృష్ణ (నిలాక్స్)లను ఘనంగా సన్మానించి ప్రతి ఒక్కరు వీరిని స్ఫూర్తిగా తీసుకొని దాతలు ముందుకొచ్చి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.విద్యార్థుల విద్య పురోగతి, పాఠశాల మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించడమే ఈ మెగా పేరెంట్స్ మీట్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ కిరణ్ కుమార్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆనంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు స్వెటర్ల వితరణ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మాతృమూర్తి ఎంపీ భాగ్యలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఆమెను స్మరించుకుంటూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోని ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు స్వెటర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవిత రాణి మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ కు వారి తల్లి అంటే ఎంతో ఇష్టం మరియు గౌరవమన్నారు.ఆమె అనారోగ్యంతో తనువు చాలించే సమయంలో కుమారుడిని వృద్ధాప్యంలో ఎంతో మంది ఇబ్బంది పడుతుంటారు.వృద్ధాశ్రమాన్ని స్థాపించాలని కుమారుడిని కోరగా ఆమె జ్ఞాపకార్థంగా ఏర్పడినది ఈ ఆనంద వృద్ధాశ్రమని గుర్తుచేశారు.నిరాశ్రయులైన వృద్ధులలో తమ తల్లిదండ్రులను చూసుకుంటూ సేవలందిస్తున్నారని అధ్యక్షులు ఎంపీ ఆనందన్ అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఆనందన్ తల్లి చిత్రపటానికి నివాళులర్పించి ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు స్వెటర్లు అందజేశారు.



# బడిపిలుపు వికసిత్ ఆంధ్రకు మలుపు

**బాల బాలికలకు విద్య వారి భవిష్యత్తుకు భరోసా - మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0**



**సంబేపల్లి,మేజర్‌న్యూస్** : విద్యార్థుల తల్లిదండ్రులకు బడి పిలుపు వికసిత్ ఆంధ్రకు మలుపు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వంగిమళ్ళ శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల తోడ్పాటు ఎంతో అవసరం అన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. పాఠశాల అనంతరం విద్యార్థులు ఇంటిదగ్గర ఏ విధంగా చదువుతున్నారో తల్లిదండ్రులు పరిశీలించాలన్నారు. దేవపట్ల గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మధుమతి మాట్లాడుతూ ఎంతో అవసరమని వారి భవిష్యత్తుకు భరోసా ఇస్తుందన్నారు . పిల్లల చదువుకు తల్లిదండ్రుల సహకారం అవసరమన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం అన్నారు. దేవపట్ట గురుకుల పాఠశాలలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సంబేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో సంబేపల్లి ఆదర్శ పాఠశాల నందు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ, డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ కిషోర్ నాయక్ , సచివాలయం సెక్రటరీ సురేష్ బాబు, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులుశివభాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో పెద్దపీట వేసిందని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని ఏపీ మోడల్ స్కూల్ ఎక్కువ ఉన్నాయని అందులో ప్రతి పాఠశాలలోనూ దాదాపు వెయ్యి మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు అని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఏపీ మోడల్ స్కూల్ పనిచేస్తున్నాయని ఈ పాఠశాలలో విద్యార్థిని చేర్చాలంటే ప్రవేశ పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణైన వారికి మాత్రమే సీటు కల్పిస్తున్నారని ఆయన అన్నారు. లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ కాంపౌండ్ లో మినరల్ వాటర్ సిమెంట్ పనులు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. అంతేగాకుండా 10 ఇంటర్మీడియట్ లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం ఎన్నో పథకాల ప్రవేశపెట్టి విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే కాలంలో విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్ లు ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు క్రీడల్లో ముందుకు సాగాలనిఅలాంటివిద్యార్థులకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థుల కు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరాల రమేష్,మండలటిడిపిఅధ్యక్షుడు యనమల మదన మోహన్‌మార్కెట్‌యార్డ్‌చైర్మన్ ఎస్.ఎం.డి షఫినాయక్ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ విశ్వనాథ ఎంపీడీవో రెడ్డయ్య ఎంఈఓ చక్రె నాయక్‌పాఠశాలప్రత్యేకఅధికారిఉషారాణిడిప్యూ టీ ఎంపీడీవో వరప్రసాద్ ఎంఈఓ 2 వెంకట సుబ్బయ్య వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ప్రతాపరెడ్డి గంగయ్య విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పార్టీ ఆదేశాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవ్ : చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్ :** పార్టీ ఆదేశాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.కార్యకర్తల కష్టాన్ని గుర్తించే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.పార్టీ బాగుంటే కార్యకర్తలు బాగుంటారు. కోటి మంది సభ్యులను చేర్పిన సత్తాగల నాయకుడు నారా లోకేష్ అని అన్నారు.శుక్రవారం నాడు మధ్యాహ్నం స్థానిక పార్టీ కార్యాలయం



నందు మండల అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులతో తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, 2029 కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారం రావడానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు.ఎంతటి నాయకులైన పార్టీ క్రమశిక్షణ దాటి ప్రవర్తిస్తే కఠిన చర్యలుతప్పవని చమర్తి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, రాష్ట్ర డైరెక్టర్లు, మండల అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జు,యూనిట్ ఇన్చార్జి పలువురు పార్టీ ముఖ్య నాయకులు,పాల్గొన్నారు.

## అన్నమాచార్య యూనివర్సిటీలో ప్రపంచ నేల దినోత్సవం ఓరియంటేషన్ కార్యక్రమం



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య యూనివర్సిటీలోని అగ్రికల్చర్ కాలేజీలో డిసెంబర్ 5, 2025 న ప్రపంచ నేల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫస్ట్ ఇయర్ విద్యార్థుల కోసం ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి, కొత్తగా చేరిన విద్యార్థులకు వ్యవసాయ రంగ ప్రాధాన్యత, అధ్యయన అవకాశాలు మరియు భవిష్యత్తు అవకాశాలను వివరించారు. నేల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ మరియు వ్యవసాయ అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సి. ఎల్లారెడ్డి (వైస్ చైర్మన్, ఏఐటిఎస్), డా. ఎస్. ఎం. వి. నారాయణ (ప్రిన్సిపాల్, ఏఐటిఎస్), డా. డి. లోకనాథ రెడ్డి (డీన్, అగ్రికల్చర్ కాలేజీ) మరియు డా. సి. సుదర్శన (అసిస్టెంట్ ప్రొఫెసర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సి. ఎల్లారెడ్డి మాట్లాడుతూ, "వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. ఆధునిక వ్యవసాయ విధానాలను యువత అవలంబిస్తే పంట దిగుబడులు మరియు రైతుల ఆదాయం మరింత పెరుగుతాయి" అని తెలిపారు. అలాగే డా. ఎస్. ఎం. వి. నారాయణ , "నేల ఆరోగ్యం ఎంత మెరుగైతే పంటల నాణ్యత అంత మెరుగవుతుంది. నేల సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత"అని అన్నారు.తరువాత డా. డి. లోకనాథ రెడ్డి మాట్లాడుతూ, "భవిష్యత్తు వ్యవ సాయం నేల నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. సేంద్రీయ పదార్థాల వినియోగం, రసాయనాల తగ్గింపు, మరియు సహజ శుద్ధీకరణ విధానాల ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చు" అని వివ రించారు. ఈకార్యక్రమం విద్యార్థుల్లో వ్యవసాయం, నేల శాస్త్రంపర్యావరణపరిరక్షణపై మరింత అవగాహన పెంచింది. కార్యక్రమం ముగింపు సమయంలో అతిథులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, పరిశోధనలోముందుకుసాగాలని ప్రోత్సహించారు.




# ప్రజా దర్బార్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట,మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ అందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు.శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నందు ప్రజల నుంచి సమస్యల పట్ల ఆయన అర్జీలను చమర్తి స్వీకరించారు .ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువుతీరిన నాటి నుంచి ప్రజా దర్బార్ పేరిట ప్రజా సమస్యలు పరిష్కరించడానికి పెద్దపీట వేస్తున్నారని,అంతేకాకుండా ప్రజా దర్బార్ ప్రజల తక్షణ పరిష్కారం చూపే విధంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సుబ్బనరసయ్య నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, సొసైటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జీ.వి సుబ్బారాజు తదితరులు పాల్గొన్నారు.



# అంతా నా ఇష్టం

**కనసానివారిపల్లి కార్యదర్శి హుకుం**

**కురులకోట మేజరన్యూస్ :** అంతా నాష్టం నేను చేసిందే పని అంటూ కానసాని వారిపల్లి కార్యదర్శి ప్రజలను భయపెతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఇంటి పన్ను కావాలన్నా వీది లైట్లు కావాలన్నా నా ఇష్టం వచ్చినట్లు చేస్తా అంటున్నారు. నాకు రాజాకీయ నాయకులతో సంబంధాలు వున్నాయి. నన్ను ఎవరు ఏమిచేసుకోలేరని సామాన్య ప్రజలతో అంటున్నారని, సామాన్యులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు.ఈయన మహాముదురంటూ పలువురు చెప్పటం వెనక ఆయన విధానం ఎలాంటిదో అనుభవిస్తున్న అమాయక ప్రజలకు అందరికి అర్థ మావుతోంది. ఏది ఏమైన పై అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పూర్వ విద్యార్థి పసుపులేటి రమేష్ 130 మంది విద్యార్థులకు సుమారు రూ.10,000/- విలువైన పరీక్ష ప్యాడ్లను శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు చప్పిడి పద్మజ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారం తోడ్పడుతుందన్నారు. రమేష్ ను ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది పాఠశాలపూర్వవిద్యార్థులుపాఠశాలఅభివృద్ధికిముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలోడైట్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులు శివ భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# కురవంక పంచాయతీలో పేరుకుపోయిన చెత్తాచెదారం

- ఇబ్బందులు పడుతున్న పంచాయతీ ప్రజలు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని కురవంక గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులు విధులకు హాజరు కాలేదు.వీరికి గత రెండు నెలలుగా జీతాలు లేవు.దీంతో కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టలేదు.దీంతో వీధిలలో ఎక్కడ చూసినా చెత్తచెదారం రోడ్లలలో పేరుకుపోయింది.ఈ పంచాయతీ నందు చెత్త సేకరణకు ఆటో,ట్రాక్టర్ రెండు ఉండేవి.యజమానులకు బాడుగ చెల్లించకుండా పోవడంతో పూర్తిగా చెత్త సేకరణ నిలిపేశారు.ఒకవైపు కార్మికులు,మరో వైపు ట్రాక్టర్,ఆటో సేవలు బంద్ కావడంతో వీధులలో చెత్తా చెదారం చేరిపోయింది.అంతే కాకుండా చెత్త,చెదారాన్ని కుక్కలు రోడ్డు పైకి తెచ్చి పడేస్తున్నాయి.ప్రజలు ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్పదించాల్సిన ఎంపీడీఓ,డియల్పిఓలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మరి ఉన్నతాధికారులైనా స్పదించి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

# మస్జిద్-ఎ- ఇజ్రత్ అబుబకర్ సిద్దిక్‌లో ప్రత్యేక ప్రార్థనలు

- హాజరైన వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : పవిత్ర శుక్రవారం మసీదులో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ఆధ్యాత్మిక భావాలను పంచుకోవడం మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మదుకు ఆనవాయితీగా వస్తోంది.మదనపల్లె టౌన్ అయోధ్య నగర్ మస్జిద్-ఎ- ఇజ్రత్ అబుబకర్ సిద్దిక్ లో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిసార్ అహమ్మదుకు స్దానిక ముస్లింలు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో హజరైన ముస్లింలు నిసార్ అహమ్మద్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లిం మతపెద్దలు సాదర స్వాగతం పలికి ప్రార్థనలు చేపట్టారు.ప్రార్థనల అనంతరం నిసార్ అహమ్మద్ స్దానికుల యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ ప్రార్థనలలో ఎస్.ఖాదర్ బాషా,జీలానీ బాషా,అమానుల్లా, మహమ్మద్ వల్లి,యూనస్, హాఫీజ్,ఖలీల్, రోషన్,నూర్, మొహిద్దీన్,షానవాజ్, ఫక్రుద్దీన్,ఎన్.నవాజ్ అలీ ఖాన్,ఫక్రుద్దీన్,హబీబ్,నాసిర్, రియాజ్,ఖిజార్, అబ్దుల్ ఖాన్,యాసీన్,అబ్దుల్ మతపెద్దలు పాల్గొన్నారు.

# సుంకరవాండ్లపల్లెలో సందడిగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశం

- ప్రధానోపాధ్యాయుడు బి.వి.రమణ హర్షం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : గుర్రంకొండ మండలం,సుంకరవాండ్లపల్లెలో శుక్రవారం తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశం సందడి వాతావరణంలో జరిగిందని ప్రధానోపాధ్యాయుడు బి.వి.రమణ హర్షం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా పాఠశాలను పుష్పాలు,తోరణాలతో అలంకరించడంప్రత్యేకఆకర్షణగానిలిచింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యా పురోగతిని తల్లిదండ్రులకు తెలియజేసి విద్యాభివృద్ధిలో వారిని భాగస్వాములు చేయడమే మెగా పేరెంట్స్ మీటింగ్ ముఖ్యఉద్దేశ్యమన్నారు.సుంకరవాండ్లపల్లె ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నామన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు .పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు అధికారుల సహకారం మరువలేనిదన్నారు. ఎంఈఓసురేంద్రబాబు,ఎంపిడిఓపరమేశ్వర్ రెడ్డిలో హాజరై తమ అమూ ల్యమైన సలహాలుఅందించారన్నారు.మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన తల్లిదండ్రులకు,విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కల్తీ ఎరువులు,కాలంచెల్లిన మందులు.అమ్మితే కఠిన చర్యలు : ఏ డి రమణ రావు.

**కురబలకోట, మేజర్‌న్యూస్** : కాలం చెల్లిన మందులు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పమని పీలేరు అగ్రికల్చర్ ఏ డి రమణ రావు అన్నారు. శుక్ర వారం కురబలకోట మండలంలో ఎరువుల దుకాణాలు తనికి చేసారు, దుకాణాల్లో ఎరువులు పురుగు మందులు సరైన ధరలకే అమ్మాలని కాదని ఎక్కవ ధరలకు అమ్మినా, నాసిరకం ఎరువులు, విత్తనాలు రైతులకు విక్రయించరాదని తెలిపారు ప్రతి దుకాణ దారుడు ప్రభుత్వ నియమ నిభందనల ప్రకారమే దుకాణాలు నడపాలన్నారు. అలా కాకపోతే కఠిన చర్యలు తప్ప వన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి ఏడి రమణకుమార్, కురబలకోట అగ్రికల్చర్ అధికారి వినుత పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యను అందిస్తున్నాం

ఎంఈఓ త్యాగరాజు



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వాదేశాల మేరకుమండలంలోని68 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలలో పేరెంట్స్ మీటింగ్ 3.0 ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల తో పాటు ఇంటి నుండి తల్లిదండ్రుల ప్రోత్సాహమే కీలక పాత్ర పోషించాలని ఎంఈఓత్యాగరాజుసూచించారు.ఇందులో భాగంగా కోసువారిపల్లి హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పాటించి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులను గౌరవించడం, సెల్ఫోన్ వాడకం తగ్గించి విద్యలో రాణించడానికి అభ్యసన స్థాయి పెంపు, క్రీడల్లో నైపుణ్యం,గ్రంథాలయపఠణం,మహిళలకుగౌరవం,బాల్య వివాహాల నిలుపుదల తోబాటు టెన్త్ క్లాస్ విద్యార్థులు నిరంతర శ్రమ చేయాలని సూచించారు. ఇందుకు తల్లిదండ్రుల పూర్తి సహకారం అందించాలన్నారు. తంబళ్లపల్లె కేజీబివిలో కనుగొండ మద్దిరెడ్డి, ఎంఈఓ నాగ సుబ్బరాయుడు, గోపిదిన్నీ హైస్కూల్లో సిడిపిఓ సుజాత, కన్నెముడు హైస్కూల్లో ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ జి వినోద్ కుమార్, తంబళ్లపల్లి హైస్కూల్లో కమిటీ చైర్మన్ శివకుమార్, బీసీ వెల్ఫేర్ గురుకులంలో ఎంపీడీవో పట్నాయక్, ప్రిన్సిపాల్ ఆంజనేయ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేసినట్టు తెలిపారు.

# అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం సందర్బంగా పండ్లు పంపిణి

**వీరబల్లి,మేజర్‌న్యూస్** : అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం సందర్భంగా విఆర్డిఎస్ సంస్థ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, రొట్టె పంపిణీ చేయడం అభినందనీయమని డాక్టర్ మనీష తెలిపారు.ఈ సందర్భంగా సురేంద్రారెడ్డి మాట్లాడుతు ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న పలు విపత్తులు, సంక్షోభాల సమయంలో వాలింటర్ల సేవలు వెలకట్టలేనివని తెలిపారు. చిన్న చిన్న సేవలే పెద్ద మార్పులకు పునాది అని తెలుసుకోవాలన్నారు.ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవ చేసే స్వచ్ఛంద సేవకుల కృషిని గుర్తించి వారిని గౌరవించడం,సమాజంలో సేవ చేయాలనే భావనను స్వచ్ఛంద సేవకుల గొప్పతనాన్ని ఈ రోజు వాలింటర్ల దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్డిఎస్ సిబ్బంది వెంకటరమణ, జయరామ, ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికుల,నేతన్నల సమస్యలను పరిష్కరించండి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మొంథా తూఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన నేతన్నలు,చేనేత కార్మికులకు ఆదుకోవాలని,ఉపాధి హామీ పథకం ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని,ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి రూ.15 వేలు అర్థిక సహాయం అందజేయాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఓర్సు వీర భాస్కర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి చేనేత కార్మికులు నేతన్నలకు గుంత మగ్గాలపై పూర్తిగా ఆధారపడిన జీవనం సాగిస్తున్నారన్నారు.గత 20 రోజులు నుంచి భారీగా వర్షాలు కురుస్తున్నాయని,వర్షానికి మాగ్గాలు తడిసి ముద్దయ్యాయని,మరోవైపు వైపు పనులు లేక చాలా ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్నారన్నారు.కావున కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వం నుంచి చేనేత కార్మికులు,నేతన్నల కుటుంబానికి నిత్యావసరమైన సరుకులు పంపిణీ చేసి ప్రతి చేనేత కార్మికులు నేతన్నలకు పని కల్పించాలని మగ్గాలు కుటుంబానికి పనులు లేక చాలామంది బయట కూలీ పనులకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చేనేత రంగం కనుమరుగవుతోందని,కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని,మా చేనేత కార్మికులు నేతన్నలు ప్రజలు నుంచి ఆత్మహత్యలు నుంచి కాపాడి మాకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాదినేని రమేష్ నాయుడు,కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్ జాన్,రమేష్, శంకర్,రాజా,శాంతి,ప్రవీణ్‌కుమార్,డి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే ఉంచాలి

నరవకట్టపల్లి మాజీ ఎంపీటీసీ నరసింహ

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్** : భారతదేశంలోనే రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట మరియు ప్రాచీన సిద్ధవటం కోట ఉండే ప్రదేశం సిద్ధవటాన్ని నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా కడప జిల్లాలో ఉన్న ఒంటిమిట్ట సిద్ధపటం మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం చేయడంతో రెండు మండలాల ప్రజలకు ఇబ్బందికరంగా మారింది ఈ రెండు మండలాల్లోని ప్రజలు వారిని కడప జిల్లాలోని కొనసాగించాలంటూ ఒంటిమిట్ట సిద్దవటం ప్రజలు కోరుతున్నారని ఈ రెండు మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని ఒంటిమిట్ట మండలంలోని నరకటి పల్లి తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ నరసింహ అంటూ ఒంటిమిట్ట సిద్ధవటం ప్రజలు కడపకు పోవాలంటే 30 కిలోమీటర్లు మాత్రమే ప్రయాణం చేయాలి అదే అన్నమయ్య జిల్లా రాయచోటికి వెళ్లాలంటే వంద కిలోమీటర్ల పైగా ప్రయాణం చేయాల్సి వస్తుందని ఈ రెండు మండలాల ప్రజలకుఏ పనులు కూడా అందుబాటులోకి రావని ఆయన అన్నారు. ఈ రెండు మండలాలను కూడా కడప జిల్లాలోనే ఉంచాలని ఒంటిమిట్ట సిద్దోటం ప్రజలు కోరుతున్నారని నరవుకట్టుపల్లి తెలుగుదేశం



పార్టీ మాజీ ఎంపీటీసీ నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మైనార్టీ అధ్యక్షుడు గఫూర్ రెహమాన్. గ్రామ కమిటీ కోఆర్డినేటర్ రవిశంకర్. ఎస్సీ సెల్ సభ్యుడు పెద్ద సుబ్బయ్య పాల్గొన్నారు.



## పంచాయతీ భవన నిర్మాణ భూమిపూజలో మంత్రి

**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని శెట్టిపల్లి గ్రామం పెద్దవిడికే నందు 32 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న నూతన పంచాయతీ భవన నిర్మాణానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు శుక్రవారం టెంకాయ కొట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు సమపాళ్లల్లో జరుగుతున్నాయన్నారు. ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వ నెరవేరుస్తుందన్నారు.చంద్రబాబు నాయుడు తోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. గ్రామస్తులు వేద పండితులచే పూర్ణకుంభ స్వాగతం తో మంత్రికి ఘన స్వాగతం పలికారు చాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి, తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి, సునీల్ కుమార్, మాజీ జెడ్పిటిసి మల్లు నరసారెడ్డి టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ రామరాజు, టిడిపి నాయకులు వేణుగోపాల్ నాయుడు, సుబ్బరాజు యాదవ్, భయ్యా రెడ్డి, శేఖర్ రెడ్డి, కాటమరాజు, తిరుపాల్ నాయక్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మస్జిద్-ఎ- ఇజ్రత్ అబుబకర్ సిద్దిక్ నందు ప్రత్యేక ప్రార్థనలు

**- హాజరైన వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పవిత్ర శుక్రవారం మసీదులో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ఆధ్యాత్మిక భావాలను పంచుకోవడం మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మదుకు ఆనవాయితీగా వస్తోంది.మదనపల్లె టౌన్ అయోధ్య నగర్ మస్జిద్-ఎ- ఇజ్రత్ అబుబకర్ సిద్దిక్ లో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిసార్ అహమ్మదుకు స్దానిక ముస్లింలు ఘన స్వాగతం పలికారు.పెద్దసంఖ్యలో హజరైన ముస్లింలు నిసార్ అహమ్మద్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లిం మతపెద్దలు సాదర స్వాగతం పలికి ప్రార్ధనలు చేపట్టారు.ప్రార్ధనల అనంతరం నిసార్ అహమ్మద్ స్దానికుల యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ ప్రార్థనలలో ఎస్.ఖాదర్ బాషా,జీలానీ బాషా,అమానుల్లా,మహమ్మద్ వల్లి,యూనస్,హాఫీజ్,ఖలీల్,రోషన్, నూర్,మొహిద్దీన్,షానవాజ్,ఫక్రుద్దీన్,ఎన్.నవాజ్ అలీ ఖాన్,ఫక్రుద్దీన్,హబీబ్,నాసిర్, రియాజ్, ఖిజార్, అబ్దుల్ ఖాన్,యాసీన్,అబ్దుల్ మతపెద్దలు పాల్గొన్నారు.

## నిండిన పోలి చెరువు

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** పోలి చెరువు పూర్తిగా నిండి అలుగు పారడం వల్ల పోలి చెరువుకు నీరు వచ్చేటువంటి తూములను బిగించడం జరిగింది. ఊటుకూరు నుంచి వెళు ్ళదారులు మూసివేయడమైనది. ఎవరు నది ప్రవాహాన్ని దాటే సాహసం చేయకూడదు అని తెలుపుతున్నారు. కావున ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది. పోలి చెరువు నీటి సంఘం అధ్యక్షుడు నాగినేని నాగేశ్వరరావు నాయుడు, మాజీ మండలాధ్యక్షుడు బాపనయ్య నాయుడు, యూనిట్ ఇంచార్జ్ రాయపరాజు సతీష్ కుమార్ రాజు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి రాంనగర్ నరసింహ రేవూరి, నాగినేని దివాకర్ నాయుడు, స్థానికులు సాలవ కొండయ్య రాజు, బాల కుమార్, సాంబారు లక్ష్మీనారాయణ, శివ ప్రసాద్ రాజు గ్రామస్తులు, రైతులు. పాల్గొన్నారు.



# జిపి కాలనీ ప్రజల భద్రత కోసం ముందస్తు చర్యలు





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా సబ్ కలెక్టర్ భావన , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో కోడూరులో అత్యవసర పునరావాసం ఏర్పాటు చేశారు.వర్షాల ప్రభావం నేపథ్యంలో కోడూరులో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల భద్రతపై అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.జి పి కాలనీ వరద ప్రమాద నివారణ, అధికారుల సహాయం తో ప్రజలను సురక్షిత ప్రదేశాలకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తరలించారు.అరవ శ్రీధర్ , సబ్ కలెక్టర్ భావన ,ఏఎస్పీ రామ్నాథ్ హెగడే పర్యవేక్షణలో కోడూరులో పునరావాస చర్యలు ముమ్మరం చేశారు. పట్టణ పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న జి పి కాలనీలో వర్షపు నీరు వేగంగా చేరడంతో, పౌరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అత్యవసర పునరావాస చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు సబ్ కలెక్టర్ భావన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పరిస్థితిని సమీక్షించారు.వర్ష ప్రభావానికి రాత్రి సమయంలో సంభవించవచ్చు అన్న ప్రమాదాన్ని ముందస్తుగా అంచనా వేసి, అధికారులు జిపి కాలనీ వాసులను సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో పునరావాస కేంద్రానికి క్రమబద్ధంగా తరలించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ భావన మాట్లాడుతూరాత్రి వర్షపాతం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రత కోసం ముందస్తుగా పునరావాస కేంద్రానికి తరలిస్తున్నాము. ఎవరికీ ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపట్టాం అని తెలిపారు.ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూరైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలు ఎక్కడ వర్షం,వరదలతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో అధికారులకు ప్రత్యేక సూచనలు ఇచ్చాము. వర్షం ఆగిన తర్వాత కాలనీవాసుల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంలో ఏఎస్పీ రామ్నాథ్ హెగ్డే కో డూరు చేరుకుని పునరావాస కేంద్రం ఏర్పాటు చేసిన పాఠశాలను పరిశీలించారు. అనంతరం సీఐ చంద్రకాంత్‌తో సమీక్ష నిర్వహించి, వర్షాలు ఎక్కువగా పడే ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పునరావాస కార్యక్రమంలో కూటమి నాయకులు, పోలీసు విభాగం, ప్రభుత్వ అధికారులు, స్థానిక సిబ్బంది సమన్వయంగా పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించండి

**-చెరువులు కుంటలు వంకలు, నివేదికలు అందించండి**

**-విద్యుత్, ఆరోగ్యశాఖ, రెవెన్యూ పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**-ఆంధ్రప్రదేశ్ ఖాది గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి శాఖ చైర్మన్ కేకే చౌదరి**



**చిట్వేలి మేజర్ న్యూస్:** తుఫాను ప్రభావంతో మండలంలో కుంటలు చెరువులు వాగులు, వంకలు, రహదారులు వంటి వాటిపై పూర్తిస్థాయిలో నివేదిక అందించాలని ఇరిగేషన్ శాఖ , విద్యుత్ శాఖ కరెంటు స్తంభాలు రైతులకు కానీ ప్రజలకు కానీ ఇబ్బందికరంగా ఉన్న చోట గుర్తించాలని. ఎప్పటికప్పుడు ఆరోగ్య శాఖ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి పల్లెలోనూ వైద్య సేవలు అందించాలి. పాదశుద్ధ్యం ప్రతి పల్లెలోను కనపడాలి. పలు శాఖలపై సమీక్ష ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటు చేశారు. శాఖల వారీగా పిలిచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మారుమూల మండలం చుట్టూ ప్రాంతాలు వంకలు, వాగులు, చెరువులతో ఉన్న ప్రాంతం కనుక ఇక్కడ ఇరిగేషన్ అధికారి ఐదు సంవత్సరాల నుండి ఎవరూ లేరన్న సంకేతాలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కావలసిన ఆ శాఖకు సంబంధించిన భవనం ఉన్న అధికారి లేకపోవడం కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులతో మాట్లాడి తుఫాను వలన ప్రమాదానికి గురైన ఎం రాచపల్లి, అలిగేరు వంక ప్రధాన రహదారి రాకపోకలకు ఇబ్బంది ప్రతి ఏడాది ఇబ్బంది పడుతున్న ప్రజల విషయాలను సమావేశంలో ఆయన ప్రసంగించారు. రెండు జిల్లాల సరిహద్దు అనుంపల్లి చెక్పోస్ట్ వద్ద ఉన్న వంకను వాటి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ప్రతి సంవత్సరం ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులను అడిగిమరీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి శాఖ చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి, మాట్లాడుతూ పలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని జిల్లాకు వచ్చిన సందర్భంగా తుఫాను ప్రభావిత ప్రాంతాలను లోటుపాట్లను ప్రజలు ఎదుర్కొంటున్న అవసరాలను వాటిని గుర్తించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అందుకోసమే ఈ యొక్క కొన్ని శాఖలతో ముఖ్యమైన వారితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధుల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు, దృష్టికి కూడా తీసుకువెళ్తానని మండల పరిస్థితులు తుఫాన్ వల్ల నష్టం వాటిల్లిన రహదారులు చిన్నపాటి బ్రిడ్జిలు జిల్లాలోని రెండవదిగా పిలవబడే ఎల్లమ్మరాజు చెరువు ఆనకట్ట వంటి విషయాలపై క్షుణ్ణంగా పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా చొరవ తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రధానంగా రైతుల పొలాలలో గ్రామాలకు వచ్చే విద్యుత్ సరఫరా అంటే విషయాలలో ఆ శాఖకు సంబంధించిన వారు పూర్తి వివరాలు అందించాలని కోరారు. విద్యుత్ స్తంభాలతో రైతులు పొలాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కేకే చౌదరి, దృష్టికి సమావేశంలో తీసుకువచ్చారు. మైలపల్లి చెరువులో ఉన్న విద్యుత్ స్తంభం సమస్య మైలపల్లి గొల్లపల్లి హరిజనవాడ దగ్గర ఉన్న విద్యుత్ స్తంభం సమస్య పలు గ్రామాలకు వెళ్లే విద్యుత్ సరఫరా తీగలను మూడు నెలల క్రితం తొలగించారని తిరిగి బాగుచేసి ఆ గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో జాప్యం జరుగుతుందని కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నిటిపై ఎక్కడికప్పుడు ఏమి చేయాలో అన్న విషయంపై క్షుణ్ణంగా సమాచారాన్ని తీసుకున్న కేకే చౌదరి, పై స్థాయి అధికారులతో చర్చించి వీటి పరిష్కారం కోరుతూ అందరికీ అందుబాటులో ఉండేలా అధికారులు చొరవ చూపాలని సమావేశంలో అధికారులు ఆయన కోరారు. మారుమూల మండలమైన చిట్వేలిని ప్రత్యేక దృష్టితో చూడాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. పంటలను నమ్ముకుని బ్రతుకుతున్న రైతులే ఎక్కువ శాతం ఉన్నారని వారి సమస్యను తక్షణ పరిష్కార దిశగా అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్పందన, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో పద్మ విభూషణ్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.








## రహదారులకు మరమ్మత్తులు చేయించిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి

**ఓబులవారిపల్లి ,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ పక్కన ఉన్న గ్రామీణ రహదారికి వెళ్ళు రహదారి ఇటీవల కురిసిన దిత్వా తుఫాను కారణంగా అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలిగిన నేపథ్యంలో సమస్యను తెలుసుకొని విను వెంటనే రైల్వే అధికారులతోనూ మరియు స్థానిక సర్పంచ్ నూక జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ రాయలసీమ బూత్ కన్వీనర్ డిఆర్యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి గుంతలను పూజించి మీతో లెవెల్ చేయించి లారీ తో కంకర తోలించి మరమ్మత్తుల పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలకు అండదండగా భరత్ కుమార్ రెడ్డి ఎప్పుడు అందుబాటులో ఉంటాడని అంతేకాకుండా ప్రజలకు అవసరాలకు అనుగుణంగా వారికి ఏమి చేయాలో ప్రజానాయకుడిగా నాకు పూర్తి అవగాహన ఉందని కావున ఓబులవారిపల్లి రైల్వే స్టేషన్ పక్కనే ఉన్న రోడ్డు కు మరమ్మతులు చేపట్టి ప్రజలకి వాడుకలు తీసుకొచ్చామని తెలియజేస్తూ త్వరలోనే అధికారులతో మాట్లాడి పర్మినెంట్ రోడ్డు వేయిస్తామని ప్రజలకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## దుకాణదారులు అధిక ధరలకు అమ్మితే చర్యలు : ఏడిఈ రమణరావు



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రంలో శుక్రవారం పీలేరు వ్యవసాయ శాఖ ఏడిఈ రమణరావు, ఏవో రమణ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారులు ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలలో అమ్మకాలు, కొనకాల రిజిస్టర్లు, ప్రస్తుత నిల్వ,తూనికల మిషన్లు పరిశీలించారు. దుకాణాలలో అమ్ముతున్న ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు అమ్మకాల పై స్థానిక రైతులను, వినియోగదారులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఏవో రమణ కుమార్ మాట్లాడుతూ మండలంలోని రబీ రైతులకు వేరుశెనగ విత్తన కాయలు ఎన్ని కావాలన్నా సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రైతన్నా.. మీకోసం కార్యక్రమం ద్వారా అవగాహన పొంది రైతులు పంట మార్పిడి, ఆరుతడి పంటలు, ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలని సూచించారు. వారి వెంట గ్రామ వ్యవసాయ అధికారులు లు సురేష్, సుధాకర్, రెడ్డి శేఖర్, కావ్య తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు : డిఈడి చంద్రశేఖర్ రెడ్డి

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో శుక్రవారం వాటర్ గ్రిడ్ డిఈడి. చంద్రశేఖర్ రెడ్డి మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ జి. వినోద్ కుమార్ తో కలిసి వాటర్ గ్రిడ్ పైపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వాటర్ గ్రిడ్ ద్వారా భవిష్యత్తులో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు వేగవంతం చేస్తామని తెలిపారు .ప్రభుత్వం 2370 కోట్లతో తంబళ్లపల్లె, రాయచోటి, పీలేరు నియోజకవర్గాల్లో 18 మండలాలకు ప్రతి ఇంటికి వాటర్ గ్రిడ్ ద్వారా తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. గండికోట జలాశయం ద్వారా తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లోని 12 మండలాలు,రాయచోటి నగరానికి చెందిన ఆరు మండలాలకు వెలిగల్లు జలాశయం ద్వారా తాగునీరు పంపిణీ జరుగుతుందన్నారు. పీలేరు నియోజకవర్గంలోని గుర్రంకొండ లో నీటి శుద్ధి ప్లాంటేషన్లు నిర్మించి అక్కడి నుండి స్వచ్ఛమైన తాగునీరు ప్రతి గ్రామం తద్వారా ప్రతి ఇంటికి నీటిని అందిస్తామన్నారు. ఈ వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణం, పైపు లైన్లు పనులు మరో 20 రోజుల్లో ప్రారంభించి వేగవంతం చేస్తామన్నారు. భవిష్యత్తులోఈ మూడు నియోజకవర్గాల్లో తాగునీటి కష్టాలు తీరుతాయని తెలిపారు. ఆయన వెంట బోర్ మెకానిక్ మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## టీచర్స్ పేరెంట్స్ సత్సంబంధాల మెరుగుకు మెగా మీటింగ్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో విద్యార్థులను ప్రభావితం చేసే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మధ్య సమన్వయం కోసమే మెగా టీచర్స్ పేరెంట్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయురాలు హేమలత అన్నారు. అదే కోవలో ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీ టీసీ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాలు మెరుగు పరిచేందుకు మెగా సమావేశం దోహదపడుతుందని స్థానిక జెడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ చంద్ర అన్నారు. శుక్రవారం అనంతరాజుపేట రామయ్య పాలెం ఎంపీపీ స్కూల్లో పర్యటించి మెగా పేరెంట్స్ ,టీచర్స్ మీటింగ్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి స్కూల్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన పండుగ వాతావరణంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని,రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని మెగా పేరెంట్స్ ,టీచర్స్ సమావేశం ప్రవేశపెట్టిందన్నారు. అంతేకాకుండా తద్వారా ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. మరి ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నారని సందర్భంగా ఆమె గుర్తు చేశారు. వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి నారాయణరాజు పోడు సచివాలయం 2 కు చెందిన రమణ, స్థానిక వార్డు సభ్యులు నర్సయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. అదేవిధంగా రైల్వే కోడూరు పట్టణంలో చిట్వేలి రోడ్డు నందు ఉన్న గర్ల్స్ హై స్కూల్ లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో నలుమూలల నుంచి వచ్చిన తల్లిదండ్రులుకు విద్యార్థులు, స్కూల్ యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు సి రామయ్య మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల సంస్కరణలు కీలకం అని అన్నారు. తల్లిదండ్రులు,టీచర్ల సమన్వయం తోనే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. పిల్లలకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన



ఆహారం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఒక విద్యార్థి పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలంటే వారి అకడమిక్ ఫౌండేషన్ తొమ్మిదో తరగతి నుంచే బలంగా ఉండాలని చెప్పారు. టెన్త్ క్లాస్ ప్రాముఖ్యత ఎంత ఉన్నా, దాని పునాది 9వ తరగతిలో వేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు మాత్రమే కాకుండా తల్లిదండ్రులు కూడా నిరంతరం దృష్టి పెట్టాలని, పిల్లల చదువు ప్రగతిని ప్రతి నెలా సమీక్షించడం ద్వారా వారి లోపాలను తొందరగా గుర్తించి సరిదిద్దవచ్చని సూచించారు. తల్లిదండ్రులు పాఠశాలకు తరచూ వచ్చి టీచర్లతో మాట్లాడడం వల్ల పిల్లల చదువు, ప్రవర్తన, ఆత్మస్థైర్యంపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. పాఠశాలలో ఎక్కువ సమయం గడిపే విద్యార్థుల ప్రతిభ, ఆసక్తులు, ధోరణులపై ఉపాధ్యాయులకు మంచి అవగాహన ఉంటుందని, ఆ సమాచారాన్ని తల్లిదండ్రులతో పంచుకోవడం వారి అభివృద్ధికి అత్యంత అవసరమని ఆయన తెలిపారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు రావాలంటే తొమ్మిదో తరగతి నుంచే ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, ప్రతివారం ప్రగతి పరిశీలన, రెగ్యులర్ టెస్ట్‌లు, రీమిడియల్ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. పిల్లలపై ఒత్తిడి పెంచకుండా, వారిలో నమ్మకం పెంచే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ ప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల తరుపున పీలేరు సీఐ యుగంధర్‌కు అభినందనలు

**పీలేరు మేజర్ న్యూస్:** విద్యార్థి నాయకుడు,దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్-బద్దే భాను ప్రకాష్ సంవత్సరాల తరబడి పీలేరు పట్టణంలోని మదనపల్లి రోడ్డు, చిత్తూరు రోడ్డు ఫ్లై ఓవర్ నిర్మాణపనులు అని నత్త నడకన కొనసాగుతు ఎక్కడి గంగూలీ అక్కడే అన్నట్టు రోడ్లన్నీ తవ్వేసి గుంతలమయం చేశారని విద్యార్థి నాయకుడు,దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్-బద్దే భాను ప్రకాష్ ఆరోపించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు వ్యాపారస్తులు, పాదాచరులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. అంతేకాకుండా అనేక సార్లు ప్రమాదాలు జరిగాయి. ఎన్నో సార్లు సంబంధిత అధికారులకు విన్నవించిన ఫలితం శూన్యమని అన్నారు. ఇకదళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ తరుపున పీలేరు ప్రజలను ఏకం చేసి పీలేరు బంద్ మరియు ఉద్యమం చేస్తామని తెలపడం తో మన పీలేరు అర్బన్ సీఐ. యుగంధర్ ప్రత్యేక చొరవ తీసుకొనిపీలేరు ఫ్లైఓవర్ పనులకు వేగవంనంతం చేశారు. సీఐ. యుగందర్ హెచ్చరికతో సర్వీస్ రోడ్



వర్క్ ప్రారంభంచేశారు. పీలేరు పట్టణంలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కుంగుబాటుకు లోనవుతున్న నేపథ్యంలో, అర్బన్ సీఐ యుగంధర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల్లో జాప్యం జరగకూడదని కాంట్రాక్టర్‌కు కఠిన హెచ్చరికలు జారీ చేయడంతో, వెంటనే సర్వీస్ రోడ్ పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డు మీదుగా ప్రతి రోజు ప్రయాణిస్తున్న ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. పీలేరు ప్రజల తరుపున పీలేరు సీఐ. యుగంధర్ కు అభినందనలు తెలుపుతున్నామనివిద్యార్థి నాయకుడు,దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్-బద్దే భాను ప్రకాష్ పేర్కొన్నారు.